

ఐక్యతా రాగానికి

ప్రతీక దసరా


జమ్మిచెట్టు

నవతెలంగాణ-ఆర్మూర్

ఉమ్మడి జిల్లాలోని దసరా పండగ వచ్చిందంటే చాలు చిన్న పెద్ద ఆనందాలకు అవధులు ఉండవు. మహాలయ అమావాస్య నుంచి తొమ్మిది రోజులు బతుకమ్మ పండుగ ఆ మరుసటి రోజే దసరా. ఈ పండగలో ముఖ్యంగా ఆయుధపూజ ,పొలిమేర దాటడం, పారువేట ,జమ్మి చెట్టు పూజ ప్రధాన ఆచారాలు.. దసరా పండగ నాడు ఏ పని మొదలుపెట్టిన అది విజయవంతం అవుతుందని ప్రజల నమ్మకం. అందుకే గహ నిర్మాణాలు, నూతన వ్యాపారాలు మొదలుపెట్టడం, నూతన వాహనాలు కొనుగోలు చేయడానికి మంచి ముహూర్తంగా భావిస్తారు. దసరా పండగ రోజు ప్రత్యేకంగా ఇంట్లోని ఆయుధాలను, వత్తి పరికరాలను శుభ్రపరచుకుంటారు. కొత్త దుస్తులు ధరించి తమ ఇంటి ఇలవేల్పుకు పూజ చేస్తారు. గతంలో సాయంత్రం వేళ గుడి ముందు ఆయుధాలను పెట్టి పూజించే వారు.

గ్రామాల్లో..

గ్రామ పెద్దలు గ్రామస్తులు నూతన దుస్తులు ధరించి మంగళ వాయిద్యాలతో గ్రామ పొలిమేరలోని శమీ వక్షం వద్దకు చేరుకొని పూజ నిర్వహిస్తారు. అనంతరం జమ్మి చెట్టు ఆకులను తెంచి బంగారం అంటూ ఒకరికొకరు ఇచ్చుకుంటారు. ఈ విధంగా జాతి, కుల, మత వివక్షలకు అతీతంగా మనసుల్ని మనషులను కలిపి సామాజిక ఐక్యతరాగానికి ప్రతీకగా భావిస్తారు ఈ దసరా పండుగను.

దసరా సందడి ....గుమ్మడి

ఉమ్మడి జిల్లాలతో పాటు వివిధ పట్టణ కేంద్రాలలో దసరా సందడి నెలకొంది. ప్రధాన వాణిజ్య ప్రాంతాలు కిటకిటలాడుతున్నాయి. పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తా ,కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, అంగడి బజార్ మార్కెట్ ప్రాంతాలు రద్దీగా మారాయి. దసరా రోజున దిష్టి తీయడం ఆనవాయితీ కావడంతో గుమ్మడికాయల కొనుగోలు భారీగా సాగుతున్నాయి.

దసరా పండుగకు ఆలయాల ముస్తాబు

పట్టణంలోని పాత బస్టాండ్ జంబి హనుమాన్ ఆలయం దసరా ఉత్సవాలకు ముస్తాబయింది. పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజల సైతం ఇక్కడ కలిసి జంబి వక్షానికి పూజ చేసి సంబరాలు జరుపుకుంటారు.. ఎలక్ట్రానిక్ తో తయారుచేసిన రావణ దహన కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంటుంది. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే పండగ దసరా

c
m
y
k

వీధి నాటకాలకు పెరుగుతున్న ఆదరణ

- స్త్రీ వేషంలో మగవారు
- పద్యాలు, పాటలతో అలరింపు
- ప్రోత్సహిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

అంతరించిపోతున్న వీధి నాటకాలకు కొందరు కళాకారులు జీవం పోస్తున్నారు. ఊరూరా తిరుగుతూ వీధి నాటకాలను ప్రదర్శిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. భారతీయ సంస్కృతీసంప్రదాయాలు ప్రతిబింబించేలా నాటకాలు ఉంటుండటంతో చాలామంది వాటిని చూసేందుకు ఆసక్తి చూపుతున్నారు. కొందరు నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులు కళాకారులకు విరాళాలు ఇస్తూ ప్రోత్సహిస్తున్నారు. నేటి సమాజంలో టీవీ, సినిమాలు, సీరియళ్లపై మోజు పెరిగినా వీధి నాటకాలకు ఉండే క్రేజ్ మాత్రం తగ్గడం లేదు. గతంలో కళాకారులు రెండు మూడు నెలలపాటు శిక్షణ తీసుకుని మరీ వీధి నాటకాలను ప్రదర్శించేది. వీధి నాటకం ప్రదర్శించే గ్రామంలో ఆ రోజు పండుగ వాతావరణం నెలకొనేది. గ్రామస్తులంతా అక్కడికొచ్చి వీక్షించేవారు. సంస్కృతీ సంప్రదాయాలతోపాటు బంధాలు, బంధుత్వాల గురించి బాగా చెప్పేవారని వృద్ధులు చెబుతున్నారు. కొన్ని కుటుంబాలు ఈ నాటకాలకు ఊరూరా తిరుగుతూ ప్రదర్శించి సంతోషంగా జీవితాన్ని కొనసాగించేవని వారని పేర్కొంటున్నారు. టీవీలు, సీరియళ్ల, సినిమాలు రావడంతో వాటి ప్రభావం తగ్గిందంటున్నారు.

గ్రామాల్లో పెరిగిన ఆసక్తి..

గ్రామాల్లో టీవీలు, సినిమాలను ఒకవైపు చూస్తున్నా వీధి నాటకాలపై కూడా ప్రజలు ఆసక్తిని చూపుతున్నారు. ఈ నాటకాలను ప్రదర్శించేందుకు యువతతోపాటు పెద్దలు కూడా ఉత్సాహం చూపుతున్నారు. గ్రామాల్లో కొంతమంది వీధి నాటకాలను ప్రత్యేకంగా నేర్చుకొని గ్రామస్తులు, కుటుంబసభ్యుల మధ్య ప్రదర్శించి మురిసిపోతున్నారు. మగవారు స్త్రీల వేషం వెయ్యడం, కళాకారులు పద్యాలు,



పాటలు పాడడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. సీఎం కేసీఆర్ ప్రభుత్వం కళాకారులకు సమున్నత స్థానం కల్పించి ప్రోత్సహిస్తుండంతో పాటు నేడు గ్రామాల్లో వీధి నాటకాలకు క్రేజ్ పెరిగింది.

మండలంలోని నసురుల్లాబాద్ గ్రామంలో గత నాలుగు రోజుల నుంచి నల్ల పోచమ్మ అనే నాటకానికి గ్రామంలో అనూహ్య స్పందన లభించింది. నాటకం మధ్య మధ్యలో సామాజిక అవహగన, హరితహారం, విద్య అభివృద్ధి, కుటుంబ ఐక్యత, వరకట్న దురాచారాలు, మహిళలపై అఘాయిత్యాలపై అవగాహన కల్పించారు. దీనితో వీధి నాటకాల ప్రదర్శనపై ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. కొందరు యువకులు, పెద్దలు శిక్షణ తీసుకుని మరీ వివిధ పాత్రలు, సన్నివేశాల్లో నటించి గ్రామస్తులను ఆకట్టుకున్నారు. వాటిని వీక్షిస్తున్న ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు విరాళాలను అందించి వారిని మరింతగా ప్రోత్సహిస్తున్నారు.

నాటకాలకు ఆదరణ



నాటకాలను ప్రదర్శిస్తున్నాం. ప్రజలు కూడా వీక్షించేందుకు అధికంగా వస్తున్నారు. దీంతో గ్రామాల్లో గత నాలుగు రోజులుగా పండుగ వాతావరణం నెలకొంది. నాయకులు, యువకులు విరాళాలు అందిస్తూ గ్రామ కళాకారులకు ప్రోత్సహిస్తున్నారు. గ్రామ సర్పంచ్‌గా కళాకారులకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చెస్తున్నాం. ఈ నల్ల పోచమ్మ నాటకంలో ఓ చిన్న పాత్ర వేశాను.- **సర్పంచ్, కళాకారుడు, అరిగే సాయిలు నసురుల్లాబాద్.**

పౌరాణిక నాటకాలతో..

నసురుల్లాబాద్ మండల కేంద్రానికి చెందిన కొందరు కళాకారులు పలు మండలాల్లో పౌరాణిక వీధి నాటకాలను ప్రదర్శించేందుకు ఆసక్తి చూపుతున్నారు. చాలావరకు భక్తప్రహ్లాద, భక్తసిరియాళ, శ్రీవెంకటేశ్వర మహాత్మ్యం, చెన్నకేశవస్వామి మహాత్మ్యంతోపాటు భక్తికి సంబంధించిన నాటకాలను ప్రదర్శిస్తున్నారు. గ్రామాల్లో కొంత మంది కళాకారులు బృందాలుగా ఏర్పడి పౌరాణిక నాటకాల్లో అనుభవం ఉన్న వారి ద్వారా ప్రత్యేకంగా తీసుకొని నాటకాలు వేసి ప్రజల మన్ననలను పొందుతున్నారు.

వీధి నాటకాలకు నాయకుల ప్రోత్సాహం..

బాన్సువాడ నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఏదో ఒక గ్రామంలో వీధి నాటకాల ప్రదర్శన జరుగుతూనే ఉన్నది. వీధి నాటకాల ప్రదర్శన విషయాన్ని తెలుసుకున్న నాయకులు వీధినాటకాల నిర్వహణకు వారి వంతుగా ఆర్థిక సాయాన్ని నిర్వాహకులకు అందిస్తూ ప్రోత్సహిస్తున్నారు. దీంతో ఊరూరా వీధి నాటకాలను ప్రదర్శించేందుకు కళాకారులు ఆసక్తి చూపుతున్నారు. ప్రజలు చూసేందుకు అధికంగా వస్తున్నారు.

కళాకారులను ప్రోత్సహించాలి



గ్రామాల్లో నేటికీ కళలపై ప్రజలు ఆసక్తి చూపు తున్నారు. కళాకారులకు సీఎం కేసీఆర్ ప్రభుత్వం కళాకారులకు సమున్నత స్థానం కల్పించి ప్రోత్సహిస్తుండంతో నేడు గ్రామాల్లో వీధి నాటకాలకు క్రేజీ పెరిగింది. స్థానిక నేతలు తగిన ప్రోత్సాహం అందిస్తే వారు తమ కళను మరింత ప్రదర్శించే అవకాశముంటుంది.- **గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్, కంది మల్లేష్.**

ఏలేవారెవరో..?

- బోధన్ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి 15సార్లు ఎన్నికలు
- మారుతున్న రాజకీయ పరిణామాలు

నవతెలంగాణ-బోధన్



ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన విషయం తెలిసిందే. అందులో భాగంగా రానున్న శాసనసభ ఎన్నికల్లో బోధన్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి 4వ సారి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ 3వ సారి పోటీపడుతున్నారు. ఈ ఎన్నికల్లో ఓటర్లు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాల్సిందే. ఇదిలా ఉండగా.. ఎన్నికల పరిణామాలు రోజురోజుకు మారుతున్న నేపథ్యంలో బోధన్ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఏ పార్టీ ఎన్నిసార్లు గెలిచింది?, నియోజకవర్గం ప్రారంభమైన సమయంలో ఓటర్లెందరు?, ఆనాటి పరిస్థితులపై 'నవతెలంగాణ' ప్రత్యేక కథనం.

1952 నుంచి 2023 వరకు పనిచేసిన ఎమ్మెల్యేలు..

1. ఎస్.ఎల్ శాస్త్రీ - కాంగ్రెస్ 1952 -1957
2. శ్రీనివాసరావు- స్వతంత్ర అభ్యర్థిగా 1957-1962
3. ఎం.రాంగోపాల్‌రెడ్డి - స్వతంత్ర అభ్యర్థిగా 1962 -1966
4. ఆర్.బీ.రావు - స్వతంత్ర అభ్యర్థిగా 1967 - 1972
5. నారాయణరెడ్డి - కాంగ్రెస్ 1972 -1978
6). గులాం సంధాని - కాంగ్రెస్ 1978 - 1983
7. డి.సాంబశివరావు - తెలుగుదేశం 1983 -1985
8. బషీరుద్దీన్ బాబుఖాన్ - తెలుగుదేశం 1985 -1989
9. కొత్త రమాకాంత్ - తెలుగుదేశం 1989 -1994
10. బషీరుద్దీన్ బాబుఖాన్ - తెలుగుదేశం 1994 -1999
11. పి.సుదర్శన్‌రెడ్డి - కాంగ్రెస్ 1999 - 2004
12. పి.సుదర్శన్‌రెడ్డి - కాంగ్రెస్ 2004 - 2009
13. పి.సుదర్శన్‌రెడ్డి - కాంగ్రెస్ 2009 - 2014
14. ఎం.డి.షకీల్ - తెలంగాణ రాష్ట్ర సమితి 2014 -2018
15). ఎం.డి. షకీల్ - తెలంగాణ రాష్ట్ర సమితి 2018 -2023

నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని 9 నియోజకవర్గాల్లో బోధన్ నియోజకవర్గం ఒకటి. ఈ బోధన్ నియోజకవర్గం 1952లో ఏర్పడింది. నియోజకవర్గం ఏర్పడినప్పుడు 1,67,250 మంది ఓటర్లు ఉన్నారు. ఈ నియోజకవర్గంలో ఐదు మండలాలున్నాయి. బోధన్, రెంజల్, నవీపేట్, ఎడపల్లి ఉండగా.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇటీవలే సాలూరను నూతనంగా మండలంగా ప్రకటించింది. ఇదిలా ఉండగా.. బోధన్ నియోజకవర్గంలో ఒక ఉప ఎన్నికతో పాటు 15 సార్లు ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్, కాంగ్రెస్(ఐ) కలిసి 6 సార్లు గెలిచాయి. టీడీపీ పార్టీ అభ్యర్థులు 4 సార్లు గెలవగా, బీఆర్ఎస్ అభ్యర్థి 2 సార్లు గెలుపొందారు. ఈ నియోజకవర్గంలో రెడ్డి సామాజికవర్గం 5 సార్లు, కమ్మ సామాజికవర్గం 3 సార్లు, ముస్లిం సామాజికవర్గం 5 సార్లు, ఒక్కొక్కసారి బ్రాహ్మణ, వైశ్య ఇతర సామాజిక వర్గాల వారు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు.


త్రిభాష నిలయం.. జుక్కల్ నియోజకవర్గం

- ఇక్కడి రాజకీయం విభిన్నం
- బీఆర్ఎస్ టికెట్టు సిట్టింగ్‌కే..
- బీజేపీ నుంచి అరుణతారకు ఖరారు
- కాంగ్రెస్‌లో టికెట్ కోసం తీవ్ర పోటీ

నవతెలంగాణ-పిట్లం

త్రిభాష సంఘమ నిలయమైన జుక్కల్ నియోజకవర్గంలో రాజకీయం రసవత్తరంగా మారింది. ఎస్సీ రిజర్వుడు స్థానమైన జుక్కల్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు పోటీకి సై అంటున్నారు. కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న తెలంగాణలోని కామారెడ్డి జిల్లాలో గల జుక్కల్ నియోజకవర్గంలో ప్రజలు కన్నడ, మరాఠీ భాషలను మాట్లాడుతారు. విభిన్న సంస్కృతుల నిలయమైన జుక్కల్ నియోజకవర్గ రాజకీయంపై నవతెలంగాణ ప్రత్యేక కథనం.

జుక్కల్ నియోజకవర్గంలో 97,618 పురుష ఓటర్లుండగా.. లక్ష 269 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నప్పటికీ బీఆర్ఎస్ పార్టీ అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలే విజయానికి నాంది అవుతున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా హన్మంత్ షిండే పేరు ఖరారు అయ్యింది. 1978, 1983, 1989, 2004లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సౌదాగర్ గంగారం ఈ ప్రాంతం నుంచి ప్రాతినిథ్యం వహించి మళ్లీ ఎన్నికలలో ఎలాగైనా విజయం సాధించాలని ఆరాటపడుతున్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీలో ఆయనకు పోటీగా మరో ఇద్దరు నాయకులు నియోజకవర్గాన్ని చుట్టేస్తున్నారు. వ్యాపారవేత్త అయిన నారాయణఖేడ్ ప్రాంతమైన సిర్గాపూర్ మండలంలోని కడపల్ గ్రామానికి చెందిన తోట



లక్ష్మీకాంతారావు నియోజకవర్గంలో పర్యటిస్తూ పార్టీ శ్రేణులతో కలియ తిరుగుతున్నారు. అలాగే ఉమ్మడి జిల్లా డీసీసీ మాజీ అధ్యక్షులు గడుగు గంగాధర్ తమదైన శైలిలో పర్యటిస్తూ పార్టీ శ్రేణులతో సంబంధాలు పెంచుకుంటున్నారు. నియోజకవర్గంలో 1999లో టీడీపీ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిథ్యం వహించిన ప్రస్తుత బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార సైతం టికెట్ ఆశించారు. అయితే బీజేపీ విడుదల చేసి మొదటి విడుత లిస్టులో జుక్కల్ బీజేపీ టికెట్టును అరుణతారాకే కేటాయించారు. ఇదిలా ఉండగా.. ఉమ్మడి జిల్లా మోపాల్ మండల కేంద్రానికి చెందిన ఎన్నారై గాజుల బుచ్చన్న, మరో నేత ప్రకాష్ నాయుడు, జుక్కల్ నియోజకవర్గం నుంచి బీజేపీ పార్టీ టికెట్ల కోసం ముమ్మరంగా ప్రయత్నించారు.

ఇక బీఎస్పీ పార్టీ అభ్యర్థిగా నియోజకవర్గంలోని మద్నూర్ మండల కేంద్రానికి చెందిన ప్రజ్ఞకుమార్ పేరు ఖరారు అయినట్టు తెలిసింది. ఇక కాంగ్రెస్ పార్టీల టికెట్ల వేటలో ఏ క్షణానైనా నాకంటే నాకు అన్నట్టు సౌధాగర్ గంగారం వర్సెస్ తోట లక్ష్మీ కాంతారావు టికెట్టును ఆశిస్తున్నారు. బీజేపీ పార్టీలో అరుణ తార వర్సెస్ ఎన్నారై అభ్యర్థి గాజుల బుచ్చన్న మధ్య టికెట్ కోసం తీవ్ర పోటీ నెలకొంది.

ప్రత్యేక తరగతుల ద్వారా విద్యాబోధన

- మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నాం
- అసిస్టెంట్ బీసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ తోట గంగాకిషన్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని, పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక (ట్యూషన్లు) తరగతులు చెప్పించడం జరుగుతుందని అసిస్టెంట్ బిసి డెవలప్మెంట్ ఆఫీసర్ తోట గంగా కిషన్ అన్నారు. నవ తెలంగాణ తెలుగు దినపత్రిక దసరా ప్రత్యేక సంచికతో ఆయన మాట్లాడుతూ.. నిజామాబాద్ అర్బన్, బోధన్ ప్రాంతాలలో ప్రీ మెట్రిక్ (స్కూల్) 8 హాస్టళ్లలో మొత్తం 940 మంది విద్యార్థులు ఉన్నారని, అందులో 5 బాలుర, 3 బాలికల హాస్టల్ ఉన్నాయని, బాలురు హాస్టల్లో 470 మంది విద్యార్థులు, బాలికల హాస్టల్లో 470 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. పోస్ట్ మెట్రిక్(కాలేజీ) హాస్టల్‌లో మొత్తం 1185 మంది విద్యార్థులు తొమ్మిది హాస్టళ్లల్లో ఉన్నారని చెప్పారు. అందులో 4 బాలుర, 5 బాలికల హాస్టళ్లు ఉన్నాయని, 535 మంది బాలురు, 650 మంది బాలికలు ఉన్నారని వివరించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారం పాలు, పండ్లు, గుడ్లు, చికెన్ విద్యార్థులకు క్రమం తప్పకుండా మెనూ ప్రకారం భోజనాన్ని అందించడం జరుగుతుందని వివరించారు. విద్యార్థులకు కాస్మొటిక్ ఛార్జీలు, స్టైఫండ్ సక్రమంగా అందుతున్నాయని తెలిపారు. హాస్టల్ వార్డెన్లు అన్నివేళలా అందుబాటులో ఉంటూ విద్యార్థులకు సబ్జెక్టుల వారిగా విషయ పరిజ్ఞానాన్ని ప్రత్యేక తరగతుల ద్వారా విద్యను అందించడం జరుగుతుందని అన్నారు.



రైతులకు అండగా నిలుస్తున్నాం

- ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే గణేష్ గుప్తాకు ప్రత్యేక ధన్యవాదాలు
- ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ఎలసాని శేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎన్నో రకాల సౌకర్యాలను, రైతు రుణమాఫీ, రైతు బంధు, లోన్స్ సౌకర్యం, ఎరువులు, రైతులకు అవసరమై అన్ని వసతులు రాష్ట్ర ప్రభుత్వం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు అందించడం జరుగుతుందని, రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని నిజామాబాద్ అర్బన్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ఎలసాని శేఖర్ రెడ్డి అన్నారు. నవ తెలంగాణ తెలుగు దినపత్రిక దసరా ప్రత్యేక సంచికతో ఆయన మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నిజామాబాద్ అర్బన్‌లోని రైతులకు, వ్యవసాయంకోసం పంటకు తగినట్టుగా విత్తనాలు, యూరియా, డిఎపి, కాంప్లెక్స్, ఇతర ఎరువులను సొసైటీ ద్వారానే అందిస్తున్నారని అన్నారు. వరి పంట కొనుగోలు చేయడం జరుగుతుందని, దీంతోపాటుగా అర్బన్ సొసైటీ ఆధ్వర్యంలో బియ్యం అమ్ముతున్నామని తెలిపారు. అర్బన్ సొసైటీలోని 259 మంది రైతులకు కోటి 42 లక్షల రైతు రుణమాఫీ చేయడం జరిగిందని చెప్పారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలిపారు. నిజామాబాద్ అర్బన్ పిఏసిఎస్ చైర్మన్ గా బాధ్యతలు అందించిన ఎమ్మెల్సీ కవిత, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తనపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్ప చెప్పినందుకు సొసైటీని ముందుకు తీసుకెళ్తూ, ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉంటానని అన్నారు.

పోడు రైతులకు

రైతుబీమా, క్రాప్‌లోన్లు

- పరిహారం పొందడానికి అర్హులే
- గిరిజనశాఖ జిల్లా అధికారి నాగోరావ్



నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

పోడు భూముల పట్టాలు పొందిన రైతులకు ప్రభుత్వం అనేక రకాల సౌకర్యాలు కల్పిస్తుందని గిరిజనశాఖ జిల్లా అధికారి నాగోరావ్ అన్నారు. నవతెలంగాణ తెలుగు దినపత్రిక దసరా ప్రత్యేక సంచిక సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టాలు పొందిన ప్రతి రైతుకు రాష్ట్ర ప్రభుత్వం త్రీ ఫేజ్ ఉచిత విద్యుత్, రైతు బంధు, ఏ కారణంతోనైనా రైతు చనిపోయినా రైతు బీమా కింద 5 లక్షలు, ఎరువులు, విత్తనాలు, ఆయిల్ ఫాం సాగుకు అనుమతి కల్పించిందని తెలిపారు. ప్లాంటేషన్, కూరగాయల సాగు అవసరమైన డ్రిప్ సిస్టంను డ్రిప్ ఇరిగేషన్‌లో సబ్సిడీ వర్తించే విధంగా, క్రాప్‌లోన్ తీసుకునే అవకాశం కల్పించారని అన్నారు. ప్రకృతివైపరీత్యాలు, అకాలవర్షాలవల్ల దెబ్బతిన్న పంటలకు పరిహారం పొందడానికి అర్హత సాధించారని అన్నారు. వ్యవసాయ మార్కెట్, సహకార సంఘాల్లో సభ్యులుగాను, బ్యాంకుల ద్వారా పంట రుణాలు పొందడానికి అవకాశం ఏర్పడిందని వివరించారు. అదేవిధంగా సీఎం గిరి వికాసం ద్వారా వ్యవసాయ భూమిలో బోర్ వేసుకునే అవకాశం, ఉపాధికి అనుసంధానం చేస్తూ బోర్ మోటార్, కరెంట్ అందించే విధంగా హక్కుదారునికి అవకాశం కల్పించారన్నారు. ఆ భూమిలో మెడిసినల్ ప్లాంట్స్, అటవీ సంపదకు అనువైన పంటసాగు వంటి గింజలు, తట్టలు, తేనె తయారు, తట్టలు, ఇప్పపువ్వు, వెదరు, బంక, జిగురు, వివిధ రకాల పండ్ల సాగు సంబంధించిన మొక్కలను పెట్టుకోవచ్చు అని ప్రభుత్వం అనుమతించిందని తెలిపారు. గంజాయి సాగు వంటి పంటలను వేయకూడదని సూచించారు.

కస్టమర్లే మా దేవుళ్లు

కోకోకోల డిస్ట్రిబ్యూటర్ దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

కస్టమర్లే మా దేవుళ్ళుజజప్రతి ఒక్కరు ఎంతో సంతోషంగా జరుపుకనే పండగ దసరా అని పట్టణానికి చెందిన కోకో కోల డిస్ట్రిబ్యూటర్ కె దేవేందర్ రెడ్డి(దేవన్న) శనివారం తెలిపారు. తెలంగాణలో అతి పెద్ద పండగ దసరా అని, కుటుంబ సభ్యులందరూ ఒకే దగ్గర కలిసి ఆనందోత్సవాల మధ్య జరుపు కునే పండగ దసరా అని, ప్రతి ఒక్కరికి దసరా శుభాకాంక్షలు తెలిపారు.



హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నాం

- అసిస్టెంట్ బీసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పి.నర్సయ్య

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



విద్యార్థులకు హాస్టల్లో పౌష్టిక ఆహారం, అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని అసిస్టెంట్ బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్ పి.నర్సయ్య అన్నారు. నవతెలంగాణ దసరా ప్రత్యేక సంచిక సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్ ప్రాంతంలో బిసి హాస్టళ్లలో విద్యార్థులకు ప్రభుత్వం పౌష్టికాహారం అందిస్తుందని తెలిపారు. వారంలో రెండు రోజులు పండ్లు, రెండు రోజులు గుడ్లు, ఒక రోజు చికెన్ అందిస్తుందని వివరించారు. నిజామాబాద్ -2 పరిధిలో పోస్ట్ మెట్రిక్ ఆరు హాస్టళు ఉన్నాయి. అందులో మూడు బాలికలు, మూడు బాలురు, ప్రీ మెట్రిక్ హాస్టళ్లు 10 ఉన్నాయి అందులో 2 బాలికలు, 8 బాలురు హాస్టళ్లు ఉన్నాయి. హాస్టల్లో విద్యార్థులకు ప్రభుత్వం భోజన సౌకర్యాలను, కాస్మోటిక్ చార్జీలను, కార్పెట్లు, బెడ్ షీట్స్‌ను అందించడం జరుగుతుంది. ప్రీ మెట్రిక్ (స్కూల్) హాస్టల్ లలో 1809 మంది విద్యార్థులు ఉన్నారు. అందులోనూ 1113 మంది బాలురు, 696 మంది బాలికలు ఉన్నారు. పోస్ట్ మెట్రిక్ (కాలేజీ) హాస్టళ్లలో మొత్తం 1552 మంది విద్యార్థులు ఉన్నారు. అందులో 885 మంది బాలికలు, 667 మంది బాలురు ఉన్నారు అని వివరించారు. మూడు నుంచి ఏడో తరగతి చదివే విద్యార్థులకు 950 రూపాయలు, 8 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులకు 1100 రూపాయల స్టైఫండ్ ప్రభుత్వం అందించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని సక్రమంగా అందిస్తున్నామని వివరించారు.

సంజీవిని.. కొబ్బరి బోండం

- శ్రీ సాయి బెంగళూరు కొబ్బరి బొండాల షాప్ ప్రొప్రైటర్ ఆర్. అశోక్

నవతెలంగాణ-నిజామాబాద్

30 సంవత్సరాల నుండి నిజామాబాద్ ప్రజలకు నాణ్యమైన బోండాలు ఆరోగ్య సంరక్షణ కోసం మంచి పోషకాలను కలిగిన కొబ్బరి బోండాలను ప్రతిరోజు 2500పైగా విక్రయిస్తున్నా. ఇందులో 12 మందికి ఉపాధి కల్పిస్తున్నాను. ప్రతి నెల దాదాపు 50 వేల నుండి 80 వేల వరకు ఆదాయం వస్తుంది. వర్షాకాలంలో కొన్ని నెలలు నష్టం వాటిల్లుతుంది అయినా సరే దాన్ని అధికమిస్తూ లోటుపాట్లు ఉన్న నిజామాబాద్ ప్రజలకు బెంగళూరు కొబ్బరి బోండాలు అందిస్తున్నాం. ఒక్కొక్క బోండం నుండి 350 మిల్లీలీటర్ల నుండి 400 మిల్లీలీటర్ల కొబ్బరి నీరు వస్తుంది. వేసవికాలంలో సగటున 3వేల కొబ్బరి బోండాల వరకు అమ్మకాలు జరుగుతాయి.

తల్లి పాలలో ఉండే లారిక్ యాసిడ్ ఈ కొబ్బరి బోండం నీళ్లలో ఉండటం ద్వారా పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలకు చక్కని పాత్ర పోషిస్తుంది. బ్రెస్ట్ క్యాన్సర్ (రొమ్ము క్యాన్సర్), కోలన్ (పేగుల క్యాన్సర్, ఎన్నో భయంకరమైన క్యాన్సర్లు రాకుండ నివారిస్తుంది. గర్భిణీ స్త్రీలు నిత్యం కొబ్బరి బోండం తాగడం వలన గర్భాశయంలోని లోపాలు చక్కబడి గర్భంలోని బిడ్డకు అన్ని రకాల పోషక విలువలు అందుతాయి. బిడ్డ సంపూర్ణంగ ఎదగడానికి తోడ్పడి సుఖ ప్రసవం (నార్మల్ డెలివరి) అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. పిల్లలు ఆరోగ్యకరంగా జన్మిస్తారు. బాలింతలు పాల ఉత్పత్తి సమస్యను ఎదుర్కొన్నప్పుడు పాలు సమృద్ధిగా వృద్ధి చెందడానికి తోడ్పడుతుంది. మానవ శరీరంలో ముఖ్య అవయమైన మూత్ర పిండాలు (కిడ్నీలు) సాఫీగా పనిచేయుటకు ఎంతో సహకరిస్తుంది. వాంతులు,



విరోచనాలు అదుపుచేస్తుంది. పచ్చకామెర్లకు (పసిరికలు) చక్కని ఔషధంగా పనిచేస్తుంది. ఎండ తీవ్రత వల్ల సోకే వడ దెబ్బకు గురికాకుండా చక్కని పాత్ర వహిస్తుంది. శరీరంలోని వేడిమిని తగ్గించి రక్తాన్ని శుద్ధిచేసి మెదడుకు, చల్లదనాన్ని ఇచ్చి అన్ని వయస్సుల వారికి సహజమైన ప్రశాంతమైన నిద్రను ప్రసాదిస్తుంది. బలాన్నిచ్చేదిగా ఉంటుంది. ఉపవాస భక్తులకు ప్రత్యేక పానీయంగ కొబ్బరి బోండం తాగవచ్చును.

కొబ్బరి బోండాల్లో ఉండే ముఖ్యపోషక విలువలు

పోషకాలు : 1) గ్లూకోజ్ 2) ఫ్రక్టోజ్ రూపంలోనే కాక ఖనిజాలు 0.5-0.6, మాంసకృత్తులు 0.6-20, నీళ్ల 94.0-95 శాతంలో ఉంటాయని ఇటీవలే జాతీయ పోషకాహార సంస్థ పోషక నిపుణులు అంచనా ప్రకారం జరిపిన సర్వేలో తెలిపారు.

విటమిన్లు : 1) అస్కార్బిక్ 3.7 మి.గ్రా. నియాసిన్ 80 మి.గ్రా, థియామిన్ 30 మి.గ్రా, పాంటథినిక్ 52.0 మి.గ్రా, బయాటిన్ 20 మి.గ్రా, పాలిక్ ఆమ్లం 0.30 మి.గ్రా ఉంటుంది. విటమిన్-ఇ, ఐరన్, కాల్షియం, ఫాస్పరస్ అధికంగా ఉంటాయి.

ఖనిజాలు : కాల్షియం 20.0-55.0 మి.గ్రా, పోటాషియం 250.0-290.0 మి.గ్రా, సోడియం 40.0-105.0 మి.గ్రా. మెగ్నీషియం 10.0-30.0 మి.గ్రా, పాస్పరస్ 10.0-40.0 మి.గ్రా, జింక్ 0.05-0.10 మి.గ్రా. కాపర్ 0.02-01 మి.గ్రా, మాంగనీస్ 0.10 -0.14 మి.గ్రా, ఐరన్ 0.05-29 మి.గ్రా. సెలీనియాన్ 0.05-1.0 మి.గ్రా. ఉంటాయి.

మాంసకృత్తులు : ఆలినిన్ 2.0-2.5 శాతం, ఆర్జనిక్ 10.0-11.0, అస్కార్బిక్ 30.31, సిస్టిన్ 0.97-1.17, హిస్టిన్ 1.95-2.05, ల్యూసిన్ 1.95-4.57, ప్రోవైన్ 1.2-4.12, సినైలనిక్ 1.0-1.25, సైరెన్ 0.59-09, టైరాసిన్ 2.83-30.0

పెళ్ళిలకు, శుభకార్యాలకు, సభలకు, సమావేశాలకు ఆర్డర్లపై తక్కువ ధరకు సప్లై చేయబడును.


మా వద్ద గర్భిణి స్త్రీలకు, బాలింతలకు ప్రత్యేకమైన కొబ్బరి బోండాలు లభించును.

c m y k


విజయదశమి శుభాకాంక్షలు
శుభప్రదమైన విజయదశమి రోజున మీ అందరికి
సుఖశాంతులు, ఐశ్వర్యాలు కలగాలని కోరుకుంటూ
జిల్లా ప్రజలకు, అధికారులకు ప్రజాప్రతినిధులకు
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
దసరా శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి
కామారెడ్డి జిల్లా


శుభప్రదమైన విజయదశమి
రోజున మీ అందరికి సుఖశాంతులు,
ఐశ్వర్యాలు కలగాలని కోరుకుంటూ
జిల్లా ప్రజలకు, రైతులకు, అధికారులకు
ప్రజాప్రతినిధులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
దసరా శుభాకాంక్షలు
కరాటే రమేశ్
ముదిరాజ్ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు
టీడీపీ ఇన్‌చార్జి, బాన్సువాడ నియోజకవర్గం


విజయదశమి శుభాకాంక్షలు
నిజామాబాద్ జిల్లా ప్రజలకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, అధికారులకు, అనధికారులకు
మరియు ప్రజాప్రతినిధులకు
విజయ దశమి శుభాకాంక్షలు..
కె.విశ్వక్
మండలం: వేల్పూర్, జిల్లా: నిజామాబాద్


శుభప్రదమైన విజయదశమి
రోజున మీ అందరికి
సుఖశాంతులు, ఐశ్వర్యాలు
కలగాలని కోరుకుంటూ
జిల్లా ప్రజలకు,
ప్రయివేటు ఆస్పత్రుల
యాజమాన్యానికి, వైద్యులకు
అధికారులకు, ప్రజాప్రతినిధులకు
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
దసరా శుభాకాంక్షలు
అభినందనలతో...
మీ శ్రేయోభిలాషి-నిజామాబాద్


విజయదశమి శుభాకాంక్షలు
శుభప్రదమైన విజయదశమి
రోజున మీ అందరికి
సుఖశాంతులు, ఐశ్వర్యాలు
కలగాలని కోరుకుంటూ
జిల్లా ప్రజలకు, అధికారులకు
ప్రజాప్రతినిధులకు
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
దసరా
శుభాకాంక్షలు
అభినందనలతో...
మీ శ్రేయోభిలాషి- కామారెడ్డి


దసరా మరియు దీపావళి శుభాకాంక్షలు
ఆర్మూర్ మండల ప్రజలకు, మా కస్టమర్లకు,
డీలర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
అధికారులకు మరియు ప్రజాప్రతినిధులకు
దసరా మరియు
దీపావళి పండగల
శుభాకాంక్షలు..
శుభాకాంక్షలతో...
With Best Wishes from :
ప్రీమియర్ దేవన్న
ఆర్మూర్, జిల్లా: నిజామాబాద్.


చెడుపై మంచి సాధించిన విజయమే
విజయ దశమి.. ప్రజలంతా సుఖసంతోషాలతో
ఉండాలని దుర్గామాతను వేడుకుంటూ..
జిల్లా ప్రజలకు, రైతులకు, అధికారులకు
ప్రజాప్రతినిధులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
దసరా శుభాకాంక్షలు
గడుగు రోహిత్
38 డివిజన్ కార్పొరేటర్
నిజామాబాద్


విజయ దశమి శుభాకాంక్షలు
శుభప్రదమైన
విజయదశమి
రోజున మీ
అందరికి
సుఖశాంతులు,
ఐశ్వర్యాలు
కలగాలని
కోరుకుంటూ...
దుర్గా సేవా సమితి-జంగంపల్లి
20వ వార్షికోత్సవం
మం : భిక్కనూర్
జి : కామారెడ్డి


విజయదశమి శుభాకాంక్షలు
జిల్లా ప్రజలకు, అధికారులకు ప్రజాప్రతినిధులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
దసరా శుభాకాంక్షలు
తోట గంగకిషన్
అసిస్టెంట్
బిసి డెవలప్‌మెంట్ ఆఫీసర్
నిజామాబాద్
పి.నర్సయ్య
అసిస్టెంట్
బిసి డెవలప్‌మెంట్ ఆఫీసర్
నిజామాబాద్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
సోమవారం | అక్టోబర్ 23, 2023 | www.navatelangana.com

రక్షణ గోడలు నిర్మించండి



నవతెలంగాణ-ఆర్మూర్

మండలం లోని గోవింద్ పెట్, వేల్పూర్ మండ లం జాన్కంపేట్ గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జిపై రక్షణ గోడలు లేక ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆర్మూర్ నుండి గోవింద్ పెట్, జాన్కంపేట్ గ్రామాల మీదుగా భీమ్‌గల్ వెళ్లే వందల వాహనాలు, ప్రయాణికులు ఈ బ్రిడ్జి మీద నుండి వెళ్లడంతో రద్దీగా ఉంటుంది. ముఖ్యంగా రాత్రి వేళలో ప్రయాణం భయంకరంగా ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు బ్రిడ్జిపై రక్షణ గోడలు నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

యువజన కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కల్యాపూర్ యువజన కాంగ్రెస్ నూతన కమిటీని ఎంపిక చేసినట్లు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కార్తిక్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు లవన్ కుమార్, గౌరవ అధ్యక్షులు శంషుద్దీన్ ఆదివారం తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షుడుగా తోక శివకుమార్, ఉపాధ్యక్షులుగా అరవింద్, నవీన్, ప్రణయ్, ప్రధాన కార్యదర్శులుగా రమణ గంగాధర్, సందీప్, సంతోష్, వినోద్ కుమార్, కార్యదర్శులుగా 20 మంది యువతను ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శంషుద్దీన్, మండల ప్రధాన కార్యదర్శి గైని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి గడ్డ.. ఎవరికి అడ్డ..?



- సీఎం కేసీఆర్ పోటీ చేస్తుండటంతో సర్వత్రా ఆసక్తి
- ఆచితూచి అడుగులేస్తున్న ప్రతిపక్షాలు
- అధికార పార్టీ క్యాడర్‌లో తన్నుకొస్తున్న అసంతృప్తి
- గత అభివృద్ధి కాంగ్రెస్‌కు కలిసి వచ్చేనా?

నవతెలంగాణ-రామారెడ్డి

అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి సీఎం కేసీఆర్ గజ్వేల్‌తో పాటు కామారెడ్డి నుంచి సైతం బరిలో దిగుతుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇక్కడి నుంచి కేసీఆర్ పోటీ చేస్తుండటంతో ఆ ప్రభావం ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్‌తో పాటు రాజన్న సిరిసిల్లా జిల్లాలపై ప్రభావం చూపనుంది. కేసీఆర్ పోటీ నేపథ్యంలో ప్రతిపక్షాలు ఆచితూచి అడుగులేస్తున్నాయి. ఇంకా అభ్యర్థిత్వాలను ఖరారు చేయలేదు. సంక్షేమ పథకాలను నమ్ముకొని బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం చేపడుతుండగా.. గతంలో చేపట్టిన అభివృద్ధిపై కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రజలకు వివరిస్తున్నారు. అయితే ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ.. అధికార పార్టీలోని క్యాడర్‌లో అసంతృప్తి వెలుగుజూస్తుంది.

రాష్ట్రంలో 2023లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి నియోజకవర్గం నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేయనునందున, కామారెడ్డిలో రాజకీయం రసవత్తరంగా మారింది. కామారెడ్డిలో జరుగుతున్న రాజకీయాలు, ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి మెదక్ తోపాటు రాజన్న సిరిసిల్ల జిల్లాలపై ప్రభావం ఉంటుందని అందుకే కేసిఆర్ కామారెడ్డి నుండి పోటీ చేస్తున్నాడని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు కూడా రాజకీయలాబ్దిని చేకూరుస్తుందనే అభిప్రాయంతో సీఎం కేసీఆర్ కామారెడ్డి నుండి పోటీ చేస్తున్నాడని వినిపిస్తుంది.

కామారెడ్డి నియోజకవర్గ 1952లో ఏర్పాటయింది. కామారెడ్డి నియోజకవర్గంలో 16 సార్లు ఎన్నికలు నిర్వహించగా, కాంగ్రెస్ 7 సార్లు, టిడిపి 5సార్లు, టిఆర్ఎస్ 3 సార్లు, ఇండిపెండెంట్ అభ్యర్థి ఒక్కసారి విజయం సాధించారు. నియోజకవర్గంలో 266 పోలింగ్ బూత్ లు ఉన్నాయి. 1,14,727 మంది మహిళా ఓటర్లు ఉండగా, 1,22,046 మంది పురుష ఓటర్లు, మొత్తం 2,36,806 మంది ఓటర్లు ఉన్నారు.

నియోజకవర్గంలో అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు అసంతృప్తులు వెంటాడుతున్నాయి. 3 సార్లు వరుసగా ఎమ్మెల్యేగా గంప గోవర్ధన్ గెలుపొందడం, నియోజకవర్గంలో కొందరికే దళిత బంధు, బీసీ బంధుతోపాటు డబల్ బెడ్ రూమ్ లు, గృహలక్ష్మి ఇవ్వటంతో ప్రజల్లో కొంత వ్యతిరేకత వ్యక్తమవుతుంది. అయితే ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, కెసిఆర్ గెలుపుతో కామారెడ్డి ముఖచిత్రం మారుతుందని, కెసిఆర్ భారీ మెజార్టీతో గెలుపొందుతాడని బి ఆర్ ఎస్ అంచనా వేస్తోంది. కాంగ్రెస్, బిజెపి అభ్యర్థిని ప్రకటించకపోవడం, కెసిఆర్ పై పోటీ చేయడానికి వెనుకడుగు వేస్తున్నారని చర్చలు కూడా జరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో షబ్బీర్ అలీ అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని, కామారెడ్డి ప్రాంతానికి చేవెళ్ల ఎత్తిపోతల పథకం, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నీటిని అందించే కార్యక్రమాలను షబ్బీర్ అలీ ప్రారంభించారని, విద్యుత్ సమస్య పరిష్కారానికి సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్టు కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేపడుతున్నారు.

గత మూడు పర్యాయాలు ఓటమి చెందడం, సానుభూతితో కాంగ్రెస్ గెలుస్తుందని ఓ పక్క చర్చ జరుగుతుంది. ఒకవేళ షబ్బీర్ అలీకి టికెట్ ఇచ్చి గెలిస్తే, కామారెడ్డిలో ముస్లింల రాజ్యం వస్తుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. బిజెపి గెలుపు కోసం కుల సంఘాలకు గతంలోనే గాలం వేశారని, గ్రామాల్లో యువతనే ఓటు బ్యాంకుగా మలుచుకుంటామని దీమా వ్యక్తం చేస్తున్న, మతాల పేరుతో రాజకీయం చేస్తున్నారని ప్రతిపక్షాల విమర్శ, గ్యాస్ సిలిండర్, పెట్రోల్, నిత్యవసర వస్తువుల ధరలు పెరగడం, పేదల అకౌంట్లో 15 లక్షలు వంటి హామీలు నెరవేర్చకపోవడం పై ప్రతిపక్షాలు అస్త్రంగా మలుచుకొనే అవకాశం లేకపోలేదు.

ఏదేమైనా కెసిఆర్ కామారెడ్డి రాకతో రాజకీయం కొత్త పుంతలు తొక్కుతుంది. అధిక మెజార్టీని సాధించి ప్రతిపక్షాలపై ఘన విజయాన్ని సాధించాలని బి ఆర్ ఎస్ కసరత్తు అవుతుంటే, సీఎం కేసీఆర్‌పై గెలిచి సత్తా చాటాలని ప్రతిపక్షాలు ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. ఎన్నికలు పూర్తయితేనే కామారెడ్డి ప్రజలు ఎవరికి పట్టం కడతారో తెలుస్తుంది.

పాలపిట్ట విజయాలకు చిహ్నం



నవతెలంగాణ-బోధన్ టౌన్

దసరా పండుగ రోజున పాలపిట్టను చూడటం తెలంగాణ వాసుల ఆచారం. పాలపిట్టను శుభ సూచకంగా భావిస్తారు. దీని వెనుక ఓ ఆసక్తికర కారణం ఉంది. అంతేకాదు.. విజయదశమి రోజు పాలపిట్ట కచ్చితంగా కనిపిస్తుంది. దసరా రోజున పాలపిట్టను చూడటాన్ని ప్రజలు ఎంతో అదష్టంగా, శుభ సూచకంగా భావిస్తారు.

ఈ సంప్రదాయం వెనుక ఓ కథ కూడా ప్రాచుర్యంలో ఉంది. పాలపిట్టకు తెలంగాణ రాష్ట్ర పక్షిగానూ ప్రకటించి గౌరవం ఇచ్చింది ప్రభుత్వం. తెలంగాణలో పాలపిట్టకు అత్యంత ప్రాధాన్యం ఉంది. దసరా రోజున పాలపిట్టను చూడటం అనాదిగా వస్తున్న ఆచారం. ఎప్పుడో గానీ కనిపించని ఈ అరుదైన పక్షి.. విజయ దశమి నాడు కచ్చితంగా దర్శనమివ్వడం మరో ప్రత్యేకత. ఈ పర్వదినం రోజున ఊరు శివార్లలోని పంట పొలాల్లో తళుక్కున మెరిసి జనాలకు ఆహ్లాదాన్ని పంచుతుంది ఈ పక్షి. తెలంగాణ రాష్ట్ర పక్షి అయిన పాలపిట్టను శుభాలకు, విజయాలకు చిహ్నంగా భావిస్తారు. దసరా రోజున పాలపిట్టను చూడటాన్ని ప్రజలు ఎంతో అదష్టంగా, శుభ సూచకంగా భావిస్తారు. ఈ సంప్రదాయం వెనుక ఓ కథ ప్రాచుర్యంలో ఉంది.

చెడుపై మంచి సాధించిన విజయమే దసరా

- జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన పలువురు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/కామారెడ్డి

విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకుని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, నిజామాబాద్, కామారెడ్డి కలెక్టర్‌లు రాజీవ్‌గాంధీ హనుమంతు, జితేశ్ వి పాటిల్ శుభాకాంక్షలు తెలియజేశారు. చెడు పై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే విజయదశమి వేడుకను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో చేపట్టు కోవాలని ఆకాంక్షించారు. దసరా పండుగ అందరి జీవితాల్లో విజయాలు సమకూర్చా లని, చేపట్టిన ప్రతీ కార్యం సఫలీకతం కావాలని మనసారా కోరు కుం టున్నట్లు తెలిపారు. అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని, దుర్గామాతా కరుణా కటా క్షాలతో అన్ని వర్గాల వారు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో జీవనాలు వెళ్లదీయాలని అభిలషించారు. ప్రజలందరూ ఆయురారో గ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని, చేపట్టే ప్రతి కార్యక్రమంలో విజయాలు చేకూరాలని ఆకాంక్షిస్తూ ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరు నైతిక భాధ్యతగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

అవనికి పూలపండుగ

- సద్దుల బతుకమ్మతో ముగిసిన ఉత్సవాలు



బతుకమ్మ ఆడుతున్న మహిళలు

నవతెలంగాణ-తాడ్వాయి

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల సద్దుల బతుకమ్మ ఉత్సవాలు ఆదివారంతో ముగిసాయి. తాడ్వాయి మండలంలో ఆదివారం బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. బతుకమ్మలను గ్రామ కూడళ్ళ వద్ద ఉంచి ప్రత్యేక బతుకమ్మ పాటలు పాడుతూ అలరించారు. మండలంలోని ఎర్ర పహాడ్, బ్రాహ్మణపల్లి, నందివాడ తాడువాయి, దేమికలాన్, కన్కల్, కృష్ణాజివాడి, బ్రహ్మాజీవాడి, చిట్యాల, కరడ్‌పల్లి, గ్రామాల్లో బతుకమ్మ పండుగ సంబరాలు వైభవంగా నిర్వహించారు. బతుకమ్మ పాటలు పాడుతూ అలరించారు. పాటలు ఆటలు ఆడిన తర్వాత బతుకమ్మలను స్థానిక చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. అనంతరం అక్కడే తీసుకువెళ్లిన సద్దులను ఆరగించారు. ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగ సంబరాలు ఎంతో వైభవంగా నిర్వహిస్తారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి


నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి మండలం సంతాయిపేట గ్రామంలో శనివారం రాత్రి విద్యుదాఘాతంతో ఓ గేదే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి చెందిన సిద్ధిరాములు గేదె విద్యు దాఘాతంతో మృతి చెందింది గేదెను సిద్ధిరాములు తన పశువుల కొట్టంలో కట్టివేసి ఉంచారు. పశువుల కొట్టానికి విద్యుత్ బల్బు కోసం కరెంటు తీగలు వేశాడు. కరెంటు తీగలు పశువుల కొట్టానికి చుట్టూ వేసి ఉన్న ఫెన్సింగ్ వైర్ కు తాకడంతో ఫెన్సింగ్ వైర్ కు విద్యుత్ సరఫరా అయింది. దీంతో గేదె ఫెన్సింగ్ వైర్‌కు తగిలి విద్యుద్ఘాతానికి గురైనట్లు గ్రామస్తులు తెలిపారు. గేదె విలువ రూ. 50 వేల వరకు ఉంటుందన్నారు. అధికారులు స్పందించి నష్టపోయిన గేదెకు నష్టపరిహారం చెల్లించాలని బాధితుడు కోరుతున్నాడు.

నేరాల నియంత్రణకు కృషి

- దసరా శుభాకాంక్షలు
- వేల్పూర్ ఎస్సై వినయ్ కుమార్

నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్



నేరాల నియంత్రణకు కృషి చేస్తున్నట్టు వేల్పూర్ ఎస్సై వినయ్ కుమార్ ఆదివారం తెలిపారు. ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. నేరాల నియంత్రణలో దోపిడీ, దొంగతనాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు. ప్రస్తుతం స్మార్ట్ ఫోన్, సోషల్ మీడియా విరివిరిగా వినియోగిస్తుండడంతో వీటిని అదునుగా తీసుకొని సైబర్ నేరగాళ్లు ఆన్లైన్ వేదికల ద్వారా మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇటీవల సైబర్ మోసాలు పెరుగుతున్నాయని వాటి కట్టడికి ఎప్పటికప్పుడు పోలీస్ కళా బృందంతో ప్రజలకు అవగాహన సైతం కల్పించినట్టు చెప్పారు. పరిచయం లేని వ్యక్తులకు బ్యాంకు ఖాతాల వివరాలు ఇవ్వవద్దని, నగదు ప్రైజ్ గెలిచినట్టు ఫోనుకు ఏమైనా లింకులు వస్తే ఓపెన్ చేయవద్దని తెలిపారు. ఉమ్మడి జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున దసరా శుభాకాంక్షలు తెలిపారు.

కోరుట్ల నుంచి ఎంపీ అరవింద్

- అర్బన్ టికెట్ ధన్‌పాల్‌కే
- బీజేపీ తొలి జాబితా విడుదల



ఎంపీ అరవింద్ | ధన్‌పాల్ సూర్యనారాయణ | రాకేశ్‌రెడ్డి
అన్నపూర్ణమ్మ | అరుణతార | వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్/ఆర్మూర్

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీలో భాగంగా బీజేపీ ఆదివారం తొలి జాబితాను విడుదల చేసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నాలుగు అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. అయితే ఎంపీ అరవింద్ జగిత్యాల జిల్లా కోరుట్ల నుంచి బరిలో నిలవనున్నారు. అందరూ ఊహించి నట్టుగా నిజామాబాద్ అర్బన్ టికెట్ ధన్‌పాల్ సూర్యనారాయణకు వరిం చింది. ఆర్మూర్‌లో పైడి రాకేశ్‌రెడ్డి, బాల్కొండ నుంచి ఏలేటి అన్నపూర్ణమ్మకు టికెట్ కేటాయించారు. ఇక కామారెడ్డికి వెంకటరమణారెడ్డి, జుక్కల్ రిజర్వ్ స్థానం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు అరుణతారాకు కేటాయించారు.

అంకాపూర్‌లో సంబరాలు

బీజేపీ ఆర్మూర్ అభ్యర్థిగా పైడి రాకేశ్‌రెడ్డిపేరు ఖరారు చేయడంతో అంకాపూర్ వద్ద ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేపట్టారు. ఎంపీ అరవింద్ ఆర్మూర్ నుంచి పోటీ చేస్తారని అందరూ భావించారు. గతంలో ఒకసారి ఆర్మూర్ నుండి తాను పోటీ చేస్తానని ప్రస్తావించారు. కోరుట్ల నుంచి ఎంపీకి టికెట్ కేటాయించారు. ఈ సందర్భంగా పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో తనను గెలిపించాలని, బడుగు ,బలహీన, పేద ప్రజల సమస్యలు తీర్చేందుకు తాను రాజకీయాల్లోకి వచ్చినట్టు తెలిపారు. కార్యక్ర మంలో నాయకులు సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

మాదిగల 'విశ్వరూపం' చూపుదాం

- అధికారంలోకి వచ్చాక ప్రతిసారి మోసం చేస్తున్నారు : మందకృష్ణ




మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

వర్గీకరణ విషయంలో దేశంలో ఉన్న ప్రతి పార్టీ మోసం చేసిందని, ఎన్నికల సమయంలో మాదిగల ఓట్లు కోసం వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత మాదిగలను మోసం చేస్తున్నారని మందకృష్ణ మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు నవంబర్ నెలలో జరిగే శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రథయాత్ర ఆదివారం నిజామాబాద్ జిల్లా వినాయక్‌నగర్ మాదిగల బస్తీకి చేరుకుంది. ఈ సందర్భంగా మాదిగల విశ్వరూప సన్నాహక జిల్లా మహాసభ ఎంఆర్పిఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ హాజరై మాట్లాడారు. పార్టీలు ముఖ్యం కాదు.. వర్గీకరణనే ముఖ్యం అని అన్నారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ వారు వర్గీకరణ చేస్తే అండగా ఉంటామని, వర్గీకరణ చెయ్యకపోతే రానున్న రోజుల్లో బీజేపీ వారిని మాదిగల వాడల్లో తిరగనియ్యబోమని హెచ్చరించారు. అలాగే నవంబర్ 7 నాడు జరిగే మాదిగల విశ్వరూప బహిరంగ సభకు నిజామాబాద్ జిల్లా నుంచి వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు.

ఈ జిల్లా మహాసభలో ఎంఆర్పిఎస్ జిల్లా ఇంఛార్జి శనిగరం మురళి కష్ణ మాదిగ, ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ, విహెచ్పిఎస్ జాతీయ మహిళా అధ్యక్షురాలు సుజాత సూర్యవంశి, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు సరికెళ్ల పోశెట్టి మాదిగ, మంద ప్రభాకర్ మాదిగ, ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు లాసింగరి భూమయ్య మాదిగ, నాగం రాజేష్ మాదిగ, పిప్పెర సంజీవ్ మాదిగ, ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆకారం రమేష్ మాదిగ, రొడ్డ ప్రవీణ్ మాదిగ, మందర్న మారుతి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

అడవులు నరికితే చర్యలు



చదును చేసిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అటవీ శాఖ అధికారులు

నవతెలంగాణ-లింగంపేట్

ప్రభుత్వం ఇది వరకే పోడు భూములకు పట్టాలు ఇచ్చిందని, ప్రస్తుతం అడవులు నరికి సాగు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని అటవీశాఖ అధికారులు హెచ్చరించారు. లింగంపేట మండలంలోని రాంపల్లి కొనతాండ చెందిన గిరిజనులు తండా సమీపంలోని నాగిరెడ్డిపేట రేంజ్ పరిధిలోని రాంపల్లి సెక్షన్ పరిధిలో కంపార్ట్మెంట్ నెంబర్ 688, 689లో అడవులు నరికివేస్తున్నట్టు సమాచారం అందడంతో అధికారులు ఆదివారం పరిశీలించారు. గత 15 రోజుల క్రితం అటవీశాఖ అధికారులు పోలీసులు రాంపల్లి కోన తండా వద్దకు వెళ్లి ప్రజా ప్రతినిధుల సమక్షంలో గిరిజనులకు అవగాహన కల్పించారు. అడవులను నరికిన 24 మందిని గిరిజనుల పై కేసు నమోదు చేసి ఎమ్మార్వో ముందు బైండోవర్ చేశారు. అదేవిధంగా గిరిజనులు అడవిలోకి వెళ్ళొద్దని 144 సెక్షన్ విధించారు. వారం రోజులపాటు గిరిజనులు మౌనంగా ఉన్నారు. శనివారం నుండి గిరిజనులు సమీపంలోని అటవీ ప్రాంతానికి చెట్లు నరకడానికి వెళు తున్నారని అటవీ శాఖ అధికారు లకు సమాచారం రావడంతో అటవీశాఖ అధికారులు ఆ ప్రాంతానికి చేరుకున్నారు. అడవులు నరికిన ప్రదేశాన్ని పరిశీలించారు అనంతరం రాంపల్లి వెనుక తండాలో ఎల్లారెడ్డి అటవీశాఖ ఎఫ్ ఆర్ వో ఓంకార్ ఎఫ్ ఆర్ ఓ గులాం తోపాటు సెక్షన్ అధికారులు బీట్ ఆఫీసర్ గిరిజనులకు అవగాహన కల్పించారు.

ప్రత్యేక రాష్ట్రంతోనే తండాల అభివృద్ధి

- స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-పోతంగల్

'తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాతనే గ్రామాలు, తాండాల అభివృద్ధికి పుష్కలంగా నిధులు వస్తున్నాయి. బాన్సువాడ నియోజకవర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రూ. 500 కోట్ల స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ ఇచ్చారు. వీటితో గ్రామాలు, తాండాలలో సామాజిక అవసరాల కోసం కావలసిన నిధులను మంజూరు చేసినట్టు' స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పోతంగల్ మండలం జల్లాపల్లి అబాదిలో నూతనంగా నిర్మించిన "శ్రీ జగదాంబ మాత-సేవాలాల్ మహారాజ్ మందిరాలు, విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవం"లో ఆదివారం స్పీకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'నియోజకవర్గంలోని ప్రతి తాండాలో జగదాంబ మాత-సేవాలాల్ మహారాజ్ ల దేవాలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశాను. మొదటి నుండి మా కుటుంబానికి బంజారాలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. రాజకీయంగా బంజారాలు ఎప్పుడూ నా వెంటే ఉంటున్నారు. బంజారాల పిల్లల చదువుకోవడానికి నస్రుల్లాబాద్‌లో గిరిజన బాలుర రెసిడెన్షియల్ ఏర్పాటు చేయించి రూ. 13 కోట్లతో భవనాలు నిర్మించాం. అదేవిధంగా కోనాపూర్-హన్మాజీపేట వద్ద గిరిజన బాలికల గురుకుల పాఠశాల ఏర్పాటు చేశాం, రూ. 12 కోట్లతో భవనాలను నిర్మిస్తున్నాం. బాన్సువాడ నియోజకవర్గంలో 36 తాండాలను గ్రామ పంచాయతీ లుగా మార్చినట్టు' తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, బంజారా నాయకులు, గిరిజనులు పాల్గొన్నారు.



గజమాలతో స్పీకర్‌కు స్వాగతం పలుకుతున్న గిరిజనులు

గడపగడపకు కాంగ్రెస్ పార్టీ



ప్రచారం నిర్వహిస్తున్న తూము పద్మ

నవతెలంగాణ-బోధన్‌టౌన్

బోధన్ పట్టణంలోని వార్డ్ నెంబర్ 18లోగల అంబేద్కర్ కాలనీలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి పాల్గొని గడప గడపకు వెళ్లి సోనియా ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ప్రజలకు వివరించారు. ఆరు గ్యారెంటీలను విస్తృతంగా ప్రజల్లో తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలన్నారు. పాష, శ్రీకాంత్, దాము, పి సతీష్, ప్రమోద్, ప్రమోద్ ఉన్నారు.

నవతెలంగాణ 6
నిజామాబాద్
సోమవారం అక్టోబర్ 23, 2023 www.navatelangana.com

భగవద్గీత ఉర్దూలోకి అనువాదం



నవతెలంగాణ-బోధన్ టౌన్
భగవద్గీతను ఉర్దూలోకి అనువాదం చేసింది బోధన్ పట్టణంలోని రాకాసిపేట్‌కు చెందిన చిరు వ్యాపారి ఖాన్ కూతురు హిబా ఫాతిమా. వ్యాపారి అమేదా ప్రస్తుతం ఆమె ఎంఏ ఇంగ్లీష్ చదువుతోంది. పరమతం గురించి తెలుసుకోవాలన్న ఆలోచన తనలో మెదిలింది. ఈ క్రమంలో తన వయస్సు వారికి అర్థమయ్యేలా హిందువుల పవిత్రగ్రంథం భగవద్గీతను అధ్యయనం చేసి ఉర్దూలోకి అనువాదం చేసింది. కాగా ఇప్పటికే ఆమెకు 10కి పైగా ఇంటర్నేషనల్ అవార్డులు వచ్చాయి.

పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత


ఫోన్‌ను అప్పగిస్తున్న ఎస్సై రాజశేఖర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి
మండలంలోని బషీరాబాద్ గ్రామానికి చెందిన తుపారపు శ్రీకాంత్ సుమారు నాలుగు నెలల క్రితం తన సెల్ ఫోన్ ను ఎక్కడో పోగొట్టుకున్నాడు. కొద్ది రోజుల క్రితం ఈ విషయమై కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా శ్రీకాంత్ పోగొట్టుకున్న ఫోన్‌ను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫోన్ ను ఆదివారం కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ రాజశేఖర్ బాధితుడు శ్రీకాంత్‌కు అప్పగించారు.

ఆర్మూర్ హస్తంలో జోష్

- రాహుల్ పర్యటనతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజం
- రైతుల అంశాలే ఎజెండాగా


ప్రచారంలో మాట్లాడుతున్న రాహుల్ గాంధీ ఫైల్

నవతెలంగాణ-ఆర్మూర్
జిల్లాలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటనతో నియోజకవర్గంలో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం ఉరకలేసినట్లు అయింది. విజయభేరి బస్సు యాత్రలో భాగంగా జిల్లాలోని మోర్తాడ్, ఆర్మూర్‌లో ప్రధాని నరేంద్ర మోడీ తప్పుడు వాగ్దానాలతో పసుపు రైతులను మోసం చేశారని గత నాలుగున్నర సంవత్సరాల నుండి రైతులకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకోకుండా పది రోజుల్లో పసుపు బోర్డు అంటూ ఎన్నికల వేల మళ్ళీ మోసం చేసే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌లోని ఒక్కో కార్యకర్త ఒక్కొక పులితో సమానమంటూ పార్టీ శ్రేణుల్లో నూతన జోష్‌ను పెంచారు. రైతుల అంశాలే ఎజెండాగా ముందుకెళ్ళింది. పసుపు బోర్డు సాధన కోసం జిల్లా రైతులు రాజకీయ పోరాటాలు సైతం చేశారు. గత లోక్‌సభ ఎన్నికల్లో 178 మంది పసుపు రైతులు జిల్లా పార్లమెంటు స్థానానికి నామినేషన్లు వేయడం అది వారణాసికి వెళ్లి నామినేషన్లు వేసేందుకు తరలి వెళ్లడం తీవ్ర చర్చనీయాంశం అయింది.

కాంగ్రెస్‌కు కంచుకోట ఆర్మూర్...
1952 సంవత్సరం భాష ప్రతిపాదికన రాష్ట్రాలు ఏర్పడిన తర్వాత నియోజకవర్గం ఏర్పాటయింది.. ఇప్పటివరకు 15 సార్లు ఎన్నికలు జరిగితే ఎనిమిది మంది ప్రాతినిధ్యం వహించారు. అయితే మొదటిసారి బిసి సామాజిక వర్గానికి చెందిన అర్గుల రాజారాం సోషలిస్టు పార్టీ నుంచి పోటీ చేసి కాంగ్రెస్ విజయ ఢంకా మోగించారు. రాజారాం క్యాబినెట్ మంత్రిగా పనిచేసే రాష్ట్రంలోనే కీలక నేతగా అందరి మదిలో మెదిలారు. నియోజకవర్గ చరిత్రలో కాంగ్రెస్ కు ఆర్మూర్ కంచుకోటగా నిలిచింది. 1962,1967,1972, ఎన్నికలలో తుమ్మల రంగారెడ్డి కాంగ్రెస్ నుండి గెలుపొందగా, 1978,1983,1989,2004 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి శనిగరం సంతోష్ రెడ్డి గెలుపొందారు. 1999 లో బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపొందారు. తొలి తరంలో తుమ్మల రంగారెడ్డి మూడుసార్లు వరుసగా గెలిచి ఆర్మూర్ కాంగ్రెస్ కంచుకోటగా మార్చారు.. ఆ తరువాత 1962లో ఏకగ్రీవంగా ఎన్నిక కావడం గమనర్హం..

కకమ్మర్ పెళ్లి మండలంలోని చౌటుపల్లి స్వగ్రామానికి చెందిన కేతిరెడ్డి సురేష్ రెడ్డి తాత హనుమంత్ రెడ్డి నిజామాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్గా పనిచేశారు. 1989 సంవత్సరం బాల్కొండ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా సురేష్ రెడ్డి గెలుపొంది అదే నియోజకవర్గం నుండి నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 2004లో నాలుగోసారి గెలిచిన ఆయన రాష్ట్ర స్పీకర్ గా 5 సంవత్సరాలు పదవిలో కొనసాగారు.

కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ నింపిన రేవంత్ రెడ్డి యాత్ర..
జిల్లాకు చెందిన రైతులు, రైతు సంఘాల నేతలు కులసంఘాల నేతలు, గల్ఫ్ బాధితులు విద్యార్థి సంఘాల నేతలతో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నియోజకవర్గాల వారీగా పలు ప్రాంతాలను సందర్శించి సమస్యలను తెలుసుకొని భరోసా నింపే ప్రయత్నం చేశారు.

గత మార్చి 17న పట్టణంలో జరిగిన కార్నర్ సమావేశంతో కాంగ్రెస్ లో ఉత్సాహం పెరిగింది. 2019లో పట్టణంలో జరిగిన రైతు దీక్షలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. రాహుల్ పర్యటన హస్తంలో మరింత జోష్ పెంచింది.

కారు స్పీడ్‌కు హస్తం బ్రేక్ లేసేనా..
బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు గెలుపొందిన ఆశన్న గారి జీవన్‌రెడ్డి కారు స్పీడ్‌కు కాంగ్రెస్ అభ్యర్థి వినయ్ రెడ్డి బ్రేకులు వేసేందుకు దూకుడు పెంచుతున్నారు.

ప్రజలకు సంక్షేమ పథకాలు చెరువ అవుతాయి...
కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ అవుతాయి. నియోజకవర్గంలో హత్య రాజకీయాల, బెదిరింపుల సంస్కృతి నడుస్తుంది. లక్కంపల్లి సెజ్, లెదర్ పార్కు పరిస్థితి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు హామీగా వదిలేశారు.
పొద్దుటూరి వినయ్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి, ఆర్మూర్

షకీల్‌ను మళ్లీ గెలిపించుకుందాం

- జెడ్పీ ఉపాధ్యక్షురాలు రజిత ఎల్లయ్య యాదవ్


మాట్లాడుతున్న జెడ్పీ ఉపాధ్యక్షురాలు రజిత ఎల్లయ్య యాదవ్

నవతెలంగాణ-ఎడపల్లి
బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్‌ను త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు రజిత ఎల్లయ్య యాదవ్, ఎడపల్లి సహకార సంఘం అధ్యక్షులు పోల మల్కా రెడ్డి అన్నారు. ఎడపల్లిలోని ఆమె నివాసంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బోధన్ నియోజకవర్గం లో కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి పనులు చేపట్టిన బోధన్ ఎమ్మెల్యే షకీల్‌ను ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి అందేలా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని, ప్రజాప్రతినిధులు నాయకులు గుర్తు చేశారు. మూడోసారి గెలిపిస్తే మంత్రి పదవి ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల తరలింపు పూర్తి


ఈవీఎంలను తరలిస్తున్న అధికారులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
సాధారణ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా చేపట్టిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) తరలింపు ప్రక్రియ ఆదివారం పూర్తయ్యింది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ నుండి ఆయా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలకు ఈవీఎంలు తరలించే ప్రక్రియను శనివారం చేపట్టగా ఆదివారం సాయంత్రం వరకు కొనసాగింది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి.యాదిరెడ్డి పర్యవేక్షణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పకడ్బందీ ఏర్పాట్ల నడుమ ఈవీఎంల తరలింపు సాఫీగా ముగిసింది. రాండమైజేషన్ జాబితాను అనుసరిస్తూ కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి.ప్యాట్లను సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు అప్పగించారు. పోలీసు బందోబస్తు నడుమ కట్టుదిట్టమైన ఏర్పాట్లతో ప్రత్యేక వాహనాల్లో వాటిని నియోజకవర్గ కేంద్రాలకు తరలించి స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపర్చారు. ఈ ప్రక్రియలో నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, నిజామాబాద్ రూరల్, బోధన్, బాన్సువాడ, ఆర్మూర్ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు రాజేంద్ర కుమార్, రాజాగౌడ్, భుజంగరావు, వినోద్ కుమార్, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో మానాయి ప్రత్యేక పూజలు


వాహనానికి పూజలు చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి
మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు ఆదివారం మానాయి ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో వ్యాపారస్తులు, రైతులు, ప్రజలు మానాయి ని పురస్కరించుకొని యంత్రాలకు, వాహనాలకు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయమే యంత్రాలను, వాహనాలను శుభ్రం చేసుకొని వాటిని అలంకరించారు. వ్యాపారస్తులు తమ వ్యాపారాలు సవ్యంగా సాగాలని, రైతులు ట్రాక్టర్లు, ఇతరత్రా వ్యవసాయ యంత్రాలతో వ్యవసాయం మంచిగా జరగాలని పూజలు చేశారు. ప్రజలు తమ కార్లు, ద్విచక్ర వాహనాలను అలంకరించి పూజలు నిర్వహించి తమ ప్రయాణాలు సవ్యంగా సాగాలని కోరుకున్నారు. మండలంలోని బషీరాబాద్ గ్రామ పంచాయతీ ఆవరణలో మానాయి పండుగ సందర్భంగా పంచాయతి ట్రాక్టర్‌కు సర్పంచ్ సక్కారం అశోక్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ విక్రమ్, టీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బైకానీ మహేష్, నాయకులు తోట అప్పయ్య, నెల్ల రమేష్, గంగారాం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణంలో మహా చండి యాగం


దుర్గామాత వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు

నవతెలంగాణ ఆర్మూర్
పట్టణంలో శ్రీ నరసింహ స్వామి మందిరంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత వద్ద ఆదివారం మహా చండీయాగం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్ దంపతులు భక్తులు పాల్గొన్నారు. పట్టణంలోని ఎస్ఎస్‌కె క్షత్రియ సమాజ్, హౌసింగ్ బోర్డ్, అరుంధతి నగర్, వెంకటేశ్వర కాలనీలో బతుకమ్మ సంబరాల్లో స్థానిక కౌన్సిలర్లతో పాల్గొన్నారు.

మండపాల వద్ద అన్నదానం

నవతెలంగాణ-పిట్లం
దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని తిమ్మానగర్ గ్రామంలో ప్రతిష్టాపించిన దుర్గమాత వద్ద భక్తులు అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు కారేగావ్, ఆయా గ్రామాలలో కొలువుదీరిన దుర్గమాతకు భక్తులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

31వరకు పోలీస్ సంస్మరణ వారోత్సవాలు

- పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్


బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-కంఠేశ్వర్/డిచ్‌పల్లి
పోలీసుల త్యాగలను గుర్తు చేసుకునేందుకు ఈనెల 21 నుండి 31వరకు నిజామాబాద్ కమిషనరేట్‌లోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజినల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో పోలీసు సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తెలిపారు. ఆదివారం డిచ్‌పల్లి నుండి పోలీస్ హెడ్‌క్వాటర్స్ వరకు ర్యాలీ నిర్వహించినట్లు చెప్పారు. వారోత్సవాల సందర్భంగా 8వ తరగతి నుండి డిగ్రీ వరకు విద్యార్థులకు ఈనెల 24 వరకు ఆన్‌లైన్‌లో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. 25న ఆన్లైన్ ఓపెన్ హౌస్, ఫిజికల్ ఓపెన్ హౌస్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ , అన్ని పోలీస్ స్టేషన్లలో, రక్తదాన శిబిరం ఏర్పాటుచేస్తున్నట్టు తెలిపారు. 26న క్యాండిల్ ర్యాలీ గాంధీ చౌక్ నుండి పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు నిర్వాహణ ఉంటుందని తెలిపారు. 28న షార్ట్ ఫిల్మ్ కాంపిటేషన్స్ ఏసీపీ అధికారుల ద్వారా నిర్వహిస్తారని చెప్పారు. అదేరోజు ఫొటోగ్రాఫీ కాంపిటేషన్స్ (పోలీస్‌కు సంబంధించినవి అంశాలు) పై నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.

బైక్‌ర్యాలీ...
నిజామాబాద్ జిల్లాలో ఆదివారం అదనపు డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ పి.గిరిరాజు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. డిచ్పల్లి పోలీస్ స్టేషన్ నుండి అదనపు డిప్యూటి కమిషనర్ ఆఫ్ పోలీస్ పి.గిరిరాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈర్యాలీ డిచ్పల్లి పోలీస్ స్టేషన్ నుండి నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని ఎన్‌టిఆర్ చౌరస్తా హెడ్ క్వార్టర్స్ వరకు నిర్వహించారు. నిజామాబాద్, బోధన్ ఎ.సి.పిలు ఎమ్. కిరణ్ కుమార్, కె.ఎమ్.కిరణ్ కుమార్, సి.ఐలు డిచ్పల్లి కె. కృష్ణ, నిజామాబాద్ టౌన్ సిఐ బి. నరహరి, రూరల్ నార్త్ సిఐ ఎస్. సతీష్ కుమార్, సౌత్ రూరల్ సిఐ వి. వెంకట్ నారాయణ బోధన్ రూరల్ సిఐ జి. శ్రీనివాస్ రాజ్, ట్రాఫిక్ చందర్ రాథోడ్, సిటిసి శివరామ్, రిజర్వుఇన్‌స్పెక్టర్స్ అప్పల నాయుడు, ఎస్ఐలు, ఆర్మ్‌డ్ రిజర్వు సిబ్బంది, ఐటి కోర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

8611 ఎకరాలకు పోడు పట్టాలు

- అభ్యంతరాలు లేకుండా శాశ్వత పట్టాలు పంపిణీ చేశాం
- డీటీడీఓ నాగోరావు



నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ
నిజామాబాద్ జిల్లాలో పోడు రైతులకు అభ్యంతరాలు లేకుండా 3స్పష్టంగా రైతులకు తెలిసే విధంగా పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని, నిజామాబాద్ జిల్లాలో 8611 ఎకరాలకు పోడు భూమి పట్టాలను అందించడం జరిగిందని డిటిడిఓ నాగోరావు తెలిపారు. నవ తెలంగాణ తెలుగు దినపత్రిక దసరా ప్రత్యేక సంచిక సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో పోడు భూములు పట్టా భూములుగా మార్చుటకు సుమారు 8వేల అప్లికేషన్లు వచ్చాయని అన్నారు. అందుకు గాను పోడు భూములను, పట్టా భూములుగా అందించడానికి జిల్లాలో రెండు కమిటీలను ఏర్పాటు చేసిా గ్రామసభలు, ఎస్డిఎల్సి కమిటీ, సబ్ డివిజన్ కమిటీ, ఆర్డీవో, ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్, ట్రైబల్ అఫీషియల్ మెంబర్, ముగ్గురు ఎంపీటీసీలు అందులో ఒకరు మహిళను ఏర్పాటు చేశారు. డిస్ట్రిక్ కమిటీలో కలెక్టర్, డీఎఫ్ఓ, డిటిడిఓ, ముగ్గురు జడ్పీటీసీలు అందులో ఒకరు మహిళ ఉన్నారు. ఈ రెండు కమిటీల ద్వారా ఎంపిక చేసి అర్హులైన వారికి ఫారెస్ట్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పట్టాల పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. దరఖాస్తులు చేసుకున్న వారిలో నుండి కమిటీ ఎంపిక చేసిన ఆధారంగా నిజామాబాద్ జిల్లాలో 4229 మంది లబ్దిదారులను ఎంపిక చేసి 8611 ఎకరాల విస్తీర్ణంలో పోడు భూముల పట్టాలను అందించారు. అందులోను నిజామాబాద్ జిల్లాలోని బోధన్, బాన్సువాడ, బాల్కొండ, ఆర్మూర్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల్లో పోడు భూములు పంటలు సాగు చేస్తున్న రైతులను గుర్తించి ఆర్మూర్ నియోజకవర్గంలో 23 మంది రైతులకు గాను 22.4 ఎకరాలు అందించడం జరిగిందని, బోధన్ నియోజకవర్గంలో ఏడుగురు రైతులకు 11 ఎకరాల పట్టా భూమి ని అందించడం జరిగిందని అన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో 1247 మంది రైతులకు గాను 1994 ఎకరాల పోడు భూమిని పట్టాగా అందించడం జరిగిందని, బాల్కొండ నియోజకవర్గంలో 1264 మంది రైతులకు గాను 3512 ఎకరాల భూమిని అందించడం జరిగిందని చెప్పారు. దీంతోపాటుగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో 1688 మంది రైతులకు గాను 3069 ఎకరాలను పోడు పట్టా భూములను అందించారని అన్నారు. పోడు భూమి రైతులకు పట్టాలలో ఎటువంటి అభ్యంతరాలు లేకుండా రేఖాంశాలు, అక్షాంశాలను ప్రామాణికంగా తీసుకుని శాశ్వతంగా పట్టాలు పంపిణీ చేశారు.

తొర్లికొండలో అన్నదానం


అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి
మండలంలోని తొర్లికొండ గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎనిమిదవ రోజు అరుణోదయ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ అక్క పత్రి సురేష్, తొర్లికొండ ఎంపిటిసి సంకేపల్లి పద్మ, బ్రాహ్మణపల్లి సర్పంచ్ లత దేవరాజ్, ఎంపిటిసి పొతే రాజు, గ్రామ టీఆర్ఎస్ ప్రెసిడెంట్ శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా దీక్షలు



నవతెలంగాణ-బోధన్ టౌన్
చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కొప్పర్గ గ్రామస్థులు ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు ఆదివారం 33వ రోజుకు చేరింది. ఈ దీక్షలో వేణుగోపాల్, నాగేశ్వరరావు, సత్యనారాయణ, వేణు గోపాల్, రామారావు, శ్రీకాంత్ దీక్షలో కూర్చున్నారు. పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చీర, నగదు అందజేత

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద స్థానిక సర్పంచ్ ఎంఎస్ రమేష్ కుమార్, చీరే, రూ.5000 నగదును అందజేశారు. అయేషా ట్రస్ట్ చైర్మన్ అయేషా ఫాతిమా వీటిని అందజేశారనిఆయన పేర్కొన్నారు. దుర్గామాత నిర్వాహకులు రంజిత్ కుమార్‌కు వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు టి.అంజయ్య, రెంజల్ సింగిల్ విండో మాజీ చైర్మన్ ప్రశాంత్, సింగిల్ విండో డైరెక్టర్ అగ్గునారాయణ, తదితరులు పాల్గొన్నారు.


దుర్గమాతకి చీర, నగదు అందజేస్తున్న సర్పంచ్

కూనేపల్లిలో బైక్ ర్యాలీ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కూనేపల్లి గ్రామానికి చెందిన యువత ఆదివారం దండిగుట్ట క్రాసింగ్ నుంచి కూనేపల్లి గ్రామం వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్ సతీమణి కూనేపల్లి గ్రామానికి విచ్చేసిన సందర్భంగా వారు ఈ ర్యాలీ నిర్వహించి ఆమెకు స్వాగతం పలికారు. గ్రామంలోని మహిళలతో ఆమె ఎన్నికల విషయంపై చర్చించారు. అనంతరం దుర్గామాత దేవాలయాన్ని సందర్శించి దుర్గామాతకు చీర, ఐదువేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రొడ్డ విజయ లింగం, ఉప సర్పంచ్ మల్లేష్, గ్రామ యువత, మహిళలు పాల్గొన్నారు.


బైక్ ర్యాలీలో పాల్గొన్న యువత

ఎవరి ధీమా వారిదే

- గ్రామాలలో కార్యకర్తలతో కలుస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులు
- త్వరలో ఇంటింటి ప్రచారానికి సిద్ధం

నవతెలంగాణ-బోధన్

బోధన్ నియోజకవర్గంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం ఆయా పార్టీల అభ్యర్థులు పార్టీల కార్యకర్తలతో ఇప్పటి నుంచే గ్రామాలలో జోరుగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రజల్లో ఎలా వెళ్లాలి. ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎంత వరకు నెరవేర్చారు. ప్రభుత్వం విఫలమైన అంశాలను జనంలో తీసుకెళ్లి ప్రజల నుంచి ఓట్లు లబ్ధిపొందాలని ప్రతిపక్ష పార్టీల నేతలు కార్యాచరణలో నిమగ్నమయ్యారు. అధికార పార్టీల నేతలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తో ఓటర్ల వద్దకు వెళ్లి లబ్ధిపొందాలని ప్రణాళికలు రచిస్తున్నారు. గత వినాయక చవితి సందర్భంగా కూడా స్థానిక ప్రజాప్రతినిధులు వినాయక మండపాల వద్ద చేరి యువ తను ఆకర్షించే విధంగా మెలిగారు. ప్రస్తుతం దసరా, దీపావళి పండగల సందర్భంగా నాయకులు యువతను, కార్యకర్తలను సమీకరించి దావత్‌లు చేయడానికి సిద్ధమవతున్నారు.

నియోజకవర్గంలో ఎస్సీ, బీసీ ఓటర్లే గెలుపుకు కీలకం..

బోధన్ నియోజకవర్గంలో ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఓటర్ల సంఖ్య అధికంగా ఉంది. నియోజకవర్గంలో 40 వేలకు పైగా ఎస్సీ ఓటర్లు, 52శాతం వరకు బీసీ ఓటర్లు ఉన్నారు. ఈ రెండు సామాజిక వర్గాల ఓటర్లు ఎటు వైపు మొగ్గుచూపితే ఆ అభ్యర్థి తప్పనిసరిగా విజయం సాధిస్తారు. నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థి అయినా కనీసం 60 వేల ఓట్లు సాధిస్తే సులభంగా విజయం సాధిస్తారు. బోధన్ నియోజకవర్గంలో కొత్త ఓటర్ల నమోదుతో కలిపి 2,15,963 మంది ఓటర్లు ఉన్నారు. కొత్తగా ఓటరు నమోదు చేసుకున్న నేపథ్యంలో ఓటర్లు మరింత పెరిగే అవకాశముంది. అందులో ఎస్సీ, బీసీ, మైనారిటీ ఓటర్లే అధికం. బోధన్‌లో ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల అభ్యర్థులు ఎన్నికల్లో తలపడతారు. ఎంఐఎం పార్టీ మైనారిటీ ఓట్లు ఎంఐఎం పార్టీ అధిష్టానం నిర్ణేశం మేరకు పడతాయి. ఎంఐఎం పార్టీ అధినేత ఓవైసీ, సీఎం కేసీఆర్ దోస్తి కారణంగా అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికే ఈ సామాజిక వర్గాల ఓట్లు పడే అవకాశం ఉంది. బోధన్‌లో ఎంఐ ఎం, బీఆర్ఎస్ పార్టీల మధ్య సఖ్యత చెడిపోవడంతో అధికార పార్టీ అభ్యర్థికి మైనారిటీల ఓట్లు పడటం సందేహ మే. గత ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ సహకారంతో అధికార పార్టీ అభ్యర్థి రెండు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు.

మారుతున్న ఓటర్ల ఆలోచన..

బోధన్ నియోజకవర్గంలో ప్రస్తుతం జరిగే ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీల అభ్యర్థులు వారి బలబలాలపై ధీమాగా ఉన్నా.. ఓటర్లు మాత్రం ఈ ఎన్నికల్లో ఆచీతూచీ ఓట్లు వేసేలా చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ ఇచ్చిన హామీలపై, ఇతర పార్టీల మేనిఫేస్టోపై గ్రామాలలో ఓటర్లు చర్చించుకుంటున్నారు. నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూమ్‌ల సమస్య ఉంది. బోధన్‌లో మూతపడిన నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని 2014 ఎన్నికల్లో అధికార పార్టీ ఇచ్చిన హామీ నెరవేరలేదు. అలాగే దళితబంధు, బీసీ బంధు అందరికీ చేరకపోవడంతో ఆ వర్గాల ఓట్లు ఈ ఎన్నికల్లో ప్రభావితం చూపనున్నాయి. అలాగే అధికార పార్టీ, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫేస్టోలు జనంలో చర్చనీయాంశమయ్యాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ గ్రూపు రాజకీయాలు అంతర్గత విభేదాలు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చూపనున్నాయి. ఈ ఎన్నికల్లో ముఖ్యంగా సాలూర, ఎడపల్లి, నవీపేట్ మండలాల్లో ఫలితాలు ప్రభావితం చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

చాపకింద నీరులా బీఎస్పీ తిష్ట..

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ధీటుగా చాపకింద నీరులా బీఎస్పీ నాయకులు నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్లను తమవైపు తిప్పుకుంటూ బలంగా మారారు. ప్రతి గ్రామంలో క్యాడర్ క్యాంప్‌ల పేరుతో ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంపై ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్యం చేస్తున్నారు. బోధన్ నియోజకవర్గం నుంచి అధికార పార్టీ అభ్యర్థిపై మైనారిటీ నాయకుడినే పోటీలో నిలపాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. త్వరలో బోధన్‌లో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ చే భారీ బహిరంగసభ ఏర్పాటు చేయడానికి నాయకులు కార్యాచరణ చేపడుతున్నారు. ఈ పార్టీతో ఎస్సీ, బీసీ, మైనారిటీ ఓటర్లు కొంత వరకు ఇరువైపు మొగ్గుచూపే అవకాశం ఉంది. దాంతో ఈ ఎన్నికల్లో ఏ పార్టీ అభ్యర్థికి సైతం పూర్తి మెజారిటీ రాని పరిస్థితులు ఉన్నట్లు సమాచారం.



ఘనంగా సద్దుల బతుకమ్మ


లింగంపేట్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

లింగంపేట్ :
మండలంలోని ఆయా గ్రామాలతో పాటు లింగంపేట్ మండల కేంద్రంలో సద్దుల బతకమ్మ సంబరాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గత వారం రోజులుగా మహిళలు, యువతీలు, బతుకమ్మ ఆటపాటల్లో పాల్గొన్నారు. వాడవాడలలో బతుకమ్మలను అందంగా పేర్చి ఆట పాటలతో సంబరం చేసుకున్నారు. లింగంపేట్ జడ్పిటిసి సభ్యురాలు ఏలేటి శ్రీలత సంతోష్‌రెడ్డి మోతే గ్రామంలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. లింగంపేట్ ఎస్సై ప్రభాకర్ పెద్దవాగు సమీపంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

రెంజల్ :
మండలంలోని వీరన్నగుట్ట గ్రామంలో బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్ సతీమణి అయేషా ఫాతిమా బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. మండలంలోని ప్రతి దుర్గామాత విగ్రహాలకు చీరే, ఐదువేల రూపాయల నగదును ఆమె అందజేశారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయంగా మారిన బతుకమ్మ సంబరాలను మహిళా సోదరీమణులు ఘనంగా జరుపుకోవాలని ఆమె సూచించారు. ఆమె వెంట స్థానిక మహిళా ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మహిళా సోదరీమణులు పాల్గొన్నారు. స్థానిక సర్పంచ్ బైండ్ల రాజు, రెంజల్ సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్, స్థానిక నాయకులు రఫిక్, నరసయ్య, బాబు నాయక్ కృష్ణారావు, రెంజల్ గ్రామ కమిటీ అధ్యక్షులు టి. అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.


రెంజల్‌లో బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే సతీమణి అయేషా ఫాతిమా

ఎంపీ బీబీపాటిల్ ప్రత్యేక పూజలు


ఆలయంలో పూజలు చేస్తున్న ఎంపీ

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో గల డాక్టర్ బండివార్ విజయ్ ఇంటి ముందర ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహానికి ఎంపీ బీబీ పాటిల్ ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మద్నూర్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు డాక్టర్ బండివార్ విజయ్, డోంగ్లి సింగిల్‌విండో చైర్మన్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ రామ్‌పటేల్, యువ నాయకులు అక్షయ పటేల్, మద్నూర్ సర్పంచ్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షులు సురేష్, సర్పంచుల సంఘం మండల ఉపాధ్యక్షులు గఫర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బన్సీ పటేల్, యూత్ మండల అధ్యక్షులు సుధాకర్ పటేల్, మద్నూర్ సొసైటీ మాజీ చైర్మన్లు పండిత్‌రావు పటేల్, పాకల విజయ్, జడ్పిటిసి కుటుంబ సభ్యులు కథలయ్య, మైనారిటీ నాయకులు మొహినోద్దీన్ పటేల్, మహమ్మద్ పటేల్, శాఖాపూర్ సర్పంచ్ ఎంకే పటేల్, లింబూర్ సర్పంచ్, డోంగ్లి సర్పంచుల సంఘం మండలాధ్యక్షులు మధుకర్ పటేల్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దీన్‌దయాల్, గోజేగావ్ సర్పంచ్, పెద్దశక్కర్గ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గాదేవి మండపం వద్ద అన్నదానం


అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-బోధన్

సాలూర మండల కేంద్రంలో సార్వజనిక్ దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దేవి మండపం వద్ద ఆదివారం అల్లే రాధిక - శ్రీనివాస్ దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దాతలతో పాటు గ్రామపెద్దలు అల్లె సాయన్న, సంగేమేశ్వర్ అప్పా మహరాజ్, ఇల్లెపు సాయన్న తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్ బీజేపీ అభ్యర్థిగా అరుణతార

నవతెలంగాణ-మద్నూర్

జుక్కల్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థిగా బీజేపీ కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణాతారను బీజేపీ పార్టీ ప్రకటించింది. బీజేపీ అభ్యర్థుల ఫస్ట్ లిస్టును విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ మొదటి లిస్టులో జుక్కల్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే అరుణతార పేరును ఆ పార్టీ ప్రకటించింది. దీంతో ఆ పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తమైంది.


బీజేపీ అభ్యర్థిగా అరుణతార

దుర్గమాతకు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-సదాశివనగర్

దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మండలంలోని తిమ్మాజీవాడి, తుక్కజివాడి, వజ్జేపల్లి గ్రామాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



అడ్డదారులకు అడ్డు లేదు

- మరిన్ని చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తే మేలు

నవతెలంగాణ-మద్నూర్

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర సరిహద్దు మద్నూర్ మండలంలోని సలాబత్పూర్ గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్ తదితర శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక చెక్ పోస్టును ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే రాత్రింబవళ్లు వాహనాలను ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నారు. జాతీయ రహదారి గుండా అధికారులు చెకింగ్‌లు చేపడుతుంటే వాహనదారులు అడ్డదారుల గుండా రాష్ట్రంలోకి ప్రవేశిస్తున్నారు.

మద్నూర్ మండల కేంద్రం నుంచి పెద్దతడుగూర్, జుక్కల్ రోడ్డు గుండా వాహనదారులు మహారాష్ట్రలోకి ప్రవేశిస్తున్నారు. అక్కడి నుంచి తెలంగాణ రాష్ట్రంలోకి చేరుతున్నారు. చెక్‌పోస్టు వద్ద నుంచి కాకుండా రాత్రింబవళ్లు వందల సంఖ్యలో వాహనాలు అడ్డదారుల గుండా వెళ్తున్నాయి. అలాగే మన రాష్ట్ర సరిహద్దు సలాబత్‌పూర్ ప్రాంతంలో ఆర్టీవో శాఖ చెక్‌పోస్టు ఉండటంతో ఓవర్ లోడ్ లారీలు సైతం ఈ అడ్డదారులగుండానే వెళ్తున్నాయి. తద్వారా ఆ వాహనాలతో రాష్ట్ర ఆదాయానికి పూర్తిగా గండిపడుతోంది. అడ్డదారుల గుండా వెళ్లే వాహనాలకు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు అధికారులను కోరుతున్నారు. ఎన్నికల నేపథ్యంలో అడ్డదారుల గుండా మద్యం, డబ్బులు రాష్ట్రంలోకి వచ్చే అవకాశముంది. అధికారులు స్పందించి పెద్ద తడుగూర్, జుక్కల్ రహదారి మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో రెండు మూడు చోట్ల ప్రత్యేకంగా చెకింగ్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.


పెద్దతడ్గూర్ అడ్డదారుల గుండా రాత్రి వేళలో వెళ్తున్న లారీ

ఘాటెక్కుతున్న ఉల్లి

- కిలో రూ.30 నుంచి 55కి
- మరింత పెరిగే అవకాశం

నవతెలంగాణ-బోధన్‌టౌన్

'ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదు' అనే సామేత ఎప్పటి నుంచో వింటున్నాం. ఉల్లి పాయ లేనిది ఏ కూరనూ వండబోమంటే అతిశయోక్తి కాదు. అయితే ఆ ఉల్లి ధర రాబోయే రోజుల్లో ఘాటెక్కనున్నది. ప్రతి ఇంట్లోనూ వివిధ రకాల వంటకాలలో విరివిగా ఉల్లిపాయను వాడుతారు. భారతీయ వంటలలో ఇది ఒక ముఖ్యమైన పదార్థము. వివిధ రకాలైన కూరలు తయారు చేయడంలో దీనిని అనుబంధ పదార్థంగా వాడతారు. అయితే బోధన్ పట్టణంలోని ఆదివారం సంతలో ఉల్లి కన్నీరు తెప్పిస్తుంది. దసరాకు ముందు బోధన్ సంతలో కిలో ఉల్లి ధర రూ.30 ఉండగా.. ఆదివారం మాత్రం ఆ ధర అమాంతం పెరిగింది. ప్రస్తుతం కిలో ఉల్లి రూ.55కు పాకింది. రానున్న రోజుల్లో దీని ధర మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈసారి రుతుపవనాల రాక ఆలస్యం కారణంగా ఉల్లి పంటపై తీవ్ర ప్రభావం పడిందని వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. నవంబరు మొదటి వారం నుంచి కొత్త ఉల్లి మార్కెట్లోకి వస్తుందని, దీని తర్వాత ఉల్లి ధరలలో కొంత తగ్గుదల ఉండవచ్చని వ్యాపారులు అంచనా వేస్తున్నారు.



అభివృద్ధే మళ్లీ గెలిపిస్తది

- ఎమ్మెల్యే హనుమంత్ షిండే

నవతెలంగాణ-బిచ్కుంద


'జుక్కల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, మురికి కాలువలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, రైతు వేదికలు నిర్మాణం చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పించాను. వైద్యం, విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి చేశాను. నాలుగో సారి ప్రజలు నాకు ఓటు వేసి గెలిపించాలి'. అని జుక్కల్ ఎమ్మెల్యే హనుమంత్ షిండే అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పెద్దదేవాడ, హజ్గుల్, మెక్కా, పెద్దతక్కడపల్లి, దౌల్తాపూర్ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల క్రితం జుక్కల్ నియోజకవర్గం ఎంతో వెనుకబడి ఉండేదని ప్రస్తుతం ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు, తాగునీరు, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి ఇంటికి అర్హులైన ప్రతి వ్యక్తికి అందించామని అన్నారు. రాష్ట్రంలో అత్యధిక మెజారిటీతో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో గెలుపొంది ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సంక్షేమ పథకాలు అందజేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అశోక్ పటేల్, ఏఎంసి చైర్మన్ నాగనాథ్ పటేల్, రైతు సహకార సంఘం అధ్యక్షులు శ్రీహరి బాలాజీ, ఉపాధ్యక్షులు యాదవరావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటరావు దేశాయ్, సర్పంచ్‌లు అరుణ్ కుమార్, శివానంద అప్ప, నాయకులు హనుమాన్లు, సంజీవ్ పటేల్, కార్యకర్తలు ప్రజలు ఉన్నారు.


ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హనుమంత్ షిండే

బాన్సువాడలో టీడీపీకి ప్రజాదరణ

- బాన్సువాడ టీడీపీ ఇంచార్జి కరాటే రమేష్

నవతెలంగాణ-వర్ని



బాన్సువాడలో టీడీపీకి ప్రజాదరణ ఉందని బాన్సువాడ టీడీపీ ఇంచార్జి కరాటే రమేష్ అన్నారు. దసరా పండుగ నేపథ్యంలో ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. నియోజకవర్గంలో టీడీపీ పార్టీకి అసెంబ్లీ ఎన్నికలలో మంచి భవిష్యత్తు ఉందని, తాను గెలిసి మళ్ళీ తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయటం తథ్యమని చెప్పారు. బాన్సువాడ నియోజకవర్గంలో ముదిరాజ్ ఓట్లు ఎక్కువగా ఉన్నాయని, బాన్సవాడలో తాను గెలవాలంటే ముందుగా ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. బీసీ వర్గానికి చెందిన తనను ముదిరాజ్ అభ్యర్థిని గెలిపించుకోవాలని సూచించారు. టీడీపీ బీసీ కోటాలో ముదిరాజ్‌లను గర్తించి తనకు అవకాశం ఇస్తుందని చెప్పారు.

నియోజకవర్గంలో 50శాతం ముదిరాజ్ ఓట్లే..

నియోజకవర్గంలో 50శాతం ముదిరాజ్ వర్గ ప్రజలు ఉన్నారని, వారందరి మద్దతు తనకు ఉందని వివరించారు. మరో వైపు నియోజకవర్గం ప్రజలు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత, గతంలో స్పీకర్ పాలనతో విసిగిపోయారని చెపారు. ఒకే వర్గానికి ఎప్పుడు వత్తాసు పలికేకంటే "బీసీ"లకు అవకాశం ఇవ్వాలనే కోరారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి పాలనలో ప్రజలు అలసిపోయారని, ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు పేదలకు అందలేవని, కేవలం బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారికే సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆయన ఆరోపించారు.

కానిస్టేబుల్‌కు ఏసీపీ సన్మానం


కానిస్టేబుల్‌ను సన్మానిస్తున్న ఏసీపీ కిరణ్ కుమార్

నవతెలంగాణ-బోధన్

బోధన్ రూరల్ పోలీసు స్టేషన్‌లో పోలీసు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రసన్న కుమార్ సాలూర చెక్ పోస్టు వద్ద అప్పగించిన విధి నిర్వహణలో చాకచక్యంగా వాహనాల తనిఖీ చేసి నగదు పట్టుకోవడంలో ప్రతిభ చూపడంతో శనివారం రాత్రి ఏసీపీ కిరణ్ కుమార్ తన కార్యాలయంలో కానిస్టేబుల్ ప్రసన్న కుమార్‌ను శాలువాతో సన్మానించారు. గత వారం రోజుల వ్యవధిలో కానిస్టేబుల్ ప్రసన్న కుమార్ నగదును పట్టుకున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ నాగనాథ్ ఉన్నారు.

భవానీ రూపంలో దుర్గాదేవి

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలో శరన్న వరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్గాదేవి దుర్గ భవానీ రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. విశేష అలంకరణలు, భజనలు, కుంకుమార్చనలు నిర్వ హించారు. రాత్రి సమయంలో మండపాల వద్ద దాండియా ఆటలు, కోలాటం నిర్వహించారు.



ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించాలి

నవతెలంగాణ-జన్నారం



ఎస్సీ వర్గీకరణ బిల్లును కేంద్రం ఆమోదించాలని ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరు సమ్మయ్య అన్నారు. శనివారం మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా ఆయనను ఎమ్మార్పీఎస్, జాంబవ సేన మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు జంగం రవి, కె.ప్రభుదాస్, రాజేశం, కత్తెరపాక రవీందర్, మంద రాజేష్, ఎల్లయ్య, ప్రశాంత్, రాహుల్, గంగారెడ్డి, సత్తన్న, గంగన్న, ధర్మన్న పోశం, వెంకటేష్, రాజు, మహేష్, ధర్మేందర్, సత్తన్న, ప్రదీప్, గంగన్న పాల్గొన్నారు.

నవతెలంగాణ నిజామాబాద్

సమగ్ర తెలుగు దినపత్రిక

సోమవారం | అక్టోబర్ 23, 2023 | www.navatelangana.com

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సర్పంచ్ దంపతులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ గ్రామంలోని శ్రీ బాల రాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో దేవి నవరాత్రుల సందర్భంగా దుర్గాదేవి మండపం వద్ద నిర్వహించిన నవగ్రహ పూజ, యజ్ఞం నిర్వహించారు. కార్యక్రమంలో పలుజంటలతో కలిసి సర్పంచ్ బద్దం పద్మా చిన్నారెడ్డి దంపతులు

ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమంలో సుమారు మూడువేల మంది భక్తులు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు చేస్తున్న సర్పంచ్ దంపతులు

ఘనంగా సద్దుల బతుకమ్మ



పెద్దకొడప్‌గల్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

భిక్కనూర్: మండలంలో బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని రామేశ్వరపల్లి, తిప్పాపూర్, పెద్దమ్మలరెడ్డి, సిద్ధ రామేశ్వర నగర్, బస్వాపూర్, గుర్జకుంట, ర్యాగట్లపల్లి ఆయా గ్రామాలలో బతుకమ్మ ఆడారు. రామేశ్వరపల్లి ఎంపీటీసీ చంద్రకాంత్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ మహిళలందరూ ప్రత్యేకంగా జరుపుకునే బతుకమ్మ అని తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ సర్పంచులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



రామారెడ్డిలో...

రామారెడ్డి: మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ పండగను కన్నుల పండువగా నిర్వహించారు.

పిట్లం: తెలంగాణ సంస్కృతికి నిదర్శనమైన బతుకమ్మ పండుగలో భాగంగా ఆదివారం మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల ప్రధాన కూడలిలో ఆడపడుచులు సద్దుల బతుకమ్మలను ఒకచోట చేర్చి ఆడి పాడారు. అనంతరం ఆయా గ్రామాల చెరువులు, కుంటలలో నిమజ్జనం చేసి కుటుంబ సమేతంగా సహపంక్తి భోజనాలు చేసి ఆనందంగా గడిపారు. కాగా మండల కేంద్రంలోని చావిడి వద్ద నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో ఆడపడుచులు, చిన్నారుల దాహార్తి తీర్చుటకు గాను పత్తి సంతోష్ గుప్తా, బొడ్ల రాజు గుప్తా దంపతులు వాటర్ బాటిల్లు, పండ్లు, చిన్నారులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. కాగా 10 సుందర, అతిపెద్ద బతుకమ్మలకు ఉత్తమ విజేతలుగా ఎంపిక చేసి బహుమతులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

అలరింప చేసినారు. పట్టణంలోని వివిధ అపార్ట్మెంట్ల యందు సైతం బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించుకున్నారు. పెర్కిట్లోని శ్రీనివాస నగర్‌లో మహిళలు బతుకమ్మ ఆడుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు జంగం అచ్యుత్ కుమార్, సాయి,శ్రీధర్,ముత్యాల నరసయ్య, ప్రవీణ్,శ్రీనివాస నగర్ కాలనీ అభివృద్ధి కమిటీ కన్వీనర్ జంగం అశోక్, తదితరులు పాల్గొన్నారు.



లింగంపేట్: బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జాజాల సురేందర్



ఆర్మూర్‌లో...

పెద్దకొడప్‌గల్: మండలంలోని వివిధ గ్రామాలలో సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాన్ని ప్రతిబింబించేలా బతుకమ్మ పండగ వేడుకలను మహిళలు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు.

ఎడపల్లి: మండలంలోని వడ్డెపల్లితో పాటు పలు గ్రామాల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఆర్మూర్: రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 14న ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన పూల పండగ ఉత్సవాలు ఆదివారం సద్దుల బతుకమ్మతో సంబరాలతో ముగిశాయి. పట్టణతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో మహిళలు, చిన్నారులు, యువతులు బతుకమ్మలు పేర్చి ఆట పాటలతో అందరిని

కమ్మర్‌పల్లి: మండలంలోని కొన సముందర్ గ్రామంలో ఆదివారం స్థానిక గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలలో భాగంగా బస్టాండ్ వద్ద గ్రామ మహిళలు, ఆడపిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మను ఆడుతూ పాటలు పాడారు. అనంతరం గ్రామంలోని బస్టాండ్ నుండి చెరువు వరకు బతకమ్మలతో మహిళలు ఊరేగింపుగా తరలివెళ్లారు. చెరువు వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు బద్దం గంగారెడ్డి, ఉపాధ్యక్షులు రూపాయల ధర్మాజీ, క్యాషియర్ కరిపే శేఖర్, కార్యదర్శి మేకల శేఖర్, గ్రామ సర్పంచ్ ఇంద్రాల రూపరాజు, ఉపసర్పంచ్ పేరం లింబాద్రి, వైస్ ఎంపీపీ కాలర్ శేఖర్, సొసైటీ చైర్మన్ సామ బాపురెడ్డి, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లింగంపేట్: సద్దుల బతుకమ్మ సందర్భంగా ఎల్లారెడ్డి శాసనసభ్యులు జాజాల సురేందర్ తన స్వగ్రామం లోని నల్లమడుగులో సద్దుల బతుకమ్మ ఉత్సవాల్లో ఆసక్తితో పాల్గొన్నారు. మహిళలు ఆసక్తితో బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచుల సంస్కృతి సంప్రదాయాలు చాటిచెప్పే అతిపెద్ద పండుగ బతుకమ్మ అని అన్నారు.



భిక్కనూర్‌లో...



కమ్మర్‌పల్లి: బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళలు

ఆయిల్ పామ్ సాగు

రైతులకు వరప్రదాయిని

- తోటల పెంపకంపై రైతుల ఆసక్తి
- పెరిగిన సాగు విస్తీర్ణం



నవతెలంగాణ-తాండూర్

వ్యవసాయాన్ని లాభాసాటిగా మార్చేలా ప్రభుత్వం ఉద్యానవన పంటల సాగు వైపు రైతులను ప్రోత్సహిస్తుంది. ఒకే పంట కాకుండా మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వాణిజ్య పంటలను వేయాలని ఉద్యానవన శాఖ ద్వారా అవగాహన కల్పిస్తూ సాగు చేసేల సహకారం అందిస్తున్నారు. అందులో భాగమే ఆయిల్ పామ్‌సాగు. జిల్లాలో ఆయిల్‌ఫామ్ తోటల పెంపకంపై రైతులు కూడా ముందుకు వస్తున్నారు. వాణిజ్య పంటల సాగు సరళిలో నూనె గింజల ఉత్పత్తి కోసం ప్రభుత్వం రైతులకు ఆయిల్ పామ్ పంటలపై ప్రోత్సాహకాలను అందిస్తోంది. సబ్సిడీపై మొక్కలను అందించడం నుంచి మొదలుకొని మార్కెట్ పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో రైతులు ఆయిల్ ఫామ్ పంటలపై ఆసక్తి కనబరుస్తున్నారు. మంచిర్యాల జిల్లాలోని భీమారం, చెన్నూర్, బెల్లంపల్లి ఉద్యానవన శాఖ క్లస్టర్‌లోని మండలాల్లో 2310 ఎకరాల్లో 500 మంది రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారు. మందమర్రి మండలం శంకరపల్లిలో రూ. 500కోట్లు, నిర్మల్ జిల్లాలో రూ.250కోట్లతో ఆయిల్ ఫామ్ పరిశ్రమల ఏర్పాటుకు ఇటీవల మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేయడంతో రైతులు ఆయిల్ ఫామ్ తోటలపై మరింత ఆసక్తి కనబరుస్తున్నారు. బహు వార్షిక పంటల విధానంలో ఒకసారి నాటిన ఆయిల్ ఫామ్ తోటలు 30 సంవత్సరాల వరకు దిగుబడులను అందిస్తాయి. నాటిన నాలుగో సంవత్సరం నుండి పంట రావడం మొదలవుతుంది. తోటల్లో చీడపీడల బెడద ఉండదు.

తోటల పెంపకానికి ప్రభుత్వ సబ్సిడీ

ప్రభుత్వం నూనె గింజల పంటలను ప్రోత్సహించేందుకు ఆయిల్ పామ్ తోటల పెంపకానికి సబ్సిడీలను అందిస్తోంది. 90 శాతం సబ్సిడీతో రైతులకు ఆయిల్ ఫాం మొక్కలను పంపిణీ చేస్తుంది. మొక్క ధర రూ.193 కాగా ప్రభుత్వం రూ.173 సబ్సిడీ అందిస్తుంది. కేవలం 20 రూపాయలు చెల్లించి రైతులు ఆయిల్ మొక్కలను పొందవచ్చు. దీంతో పాటు సబ్సిడీ ద్వారా డ్రిప్ స్ప్రింక్లర్ పైపులను 90 శాతం సబ్సిడీ ద్వారా అందిస్తోంది.

ఆయిల్ ఫామ్ తోటలో అంతర్ పంటలు

ఆయిల్ ఫామ్ తోటల్లో రైతులు అంతరపంటలు వేసి నిర్వాహణ ఖర్చులను పూడ్చుకోవడమే కాకుండా లాభాలను ఆర్జించవచ్చు. మొక్కకు మొక్క 9 మీటర్లు ఉంటుంది. మొక్కలకు మధ్య ఎడంలో అంతర పంటల సాగుకు అనుకూలంగా ఉంటుంది. తోటల్లో అంతర్ పంటలుగా పత్తి, బొప్పాయి సాగు చేసుకోవచ్చు తక్కువ విస్తీర్ణంలో ఆయిల్ ఫాన్స్ చేసే రైతులు అంతర్ పంటలుగా టమాట, వంగ, బెండ పంటలు వేసి లాభాన్ని పొందవచ్చు.



జిల్లా కేంద్ర గ్రంథాలయానికి భవనం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయానికి నూతన భవనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఇప్పటికే కోరడం జరిగిందని, ప్రభుత్వం సాను కూలంగా స్పందించి సహకరిస్తారని సమాచారం అందించారని జిల్లా కేంద్ర గ్రంథాలయం చైర్మన్ ఆరు ట్ల రాజేశ్వర్ అన్నారు. నిజామాబాద్ జిల్లా లైబ్రరీ చైర్మన్ ఆరుట్ల రాజేశ్వర్ నవ తెలంగాణ తెలుగు దినపత్రిక దసరా ప్రత్యేక సంచిక సందర్భంగా మాట్లాడారు. నిజామాబాద్ జిల్లాలోని బోధన్, ఆర్మూర్, నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలో 24 లైబ్రరీలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. లైబ్రరీలలో మూత్రశా లలు, మరుగుదొడ్లు నిర్మించి మౌలిక సౌకర్యాలను కల్పించా మని అన్నారు. అదేవిధంగా నిజామా బాద్ జిల్లా పరిధిలోని లైబ్రరీలలో పుస్తకాలను కొనుగోలు చేసి విద్యార్థులకు, పోటీ పరీక్షలలో పాల్గొనే అభ్యర్థు లకు కావలసిన పుస్తకాలను సమకూర్చడం జరిగిం దని అన్నారు. నిజామాబాద్ జిల్లా పరిధిలోఉన్న లైబ్రరీల నిర్మాణానికి భీంగల్‌కు 35 లక్షలు, రెంజల్‌కు 35 లక్షలు, సిరికొండకు 44 లక్షలు, మోర్తాడ్‌కు 44 లక్షలు, నందిపేట్‌కు 45 లక్షలతో నూతన భవన నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. అదేవిధంగా రుద్రూర్‌కు 55 లక్షలు, ఎడపల్లికి 30 లక్షలు, ఆర్మూర్‌కు 42 లక్షలు, నవీపేట్‌కు 33 లక్షలు, బోధన్‌కు 15 లక్షలు భవన నిర్మాణాల ఎక్స్‌టెన్షన్‌కు నిధులు మంజూరు చేసి పనులు జరుగుతున్నాయని తెలిపారు. చేసిన పనులను గుర్తించి ప్రభుత్వం మరో రెండు సంవత్సరాలు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు పొడిగించిందన్నారు. విద్యార్థులకు, పోటీ పరీక్షల్లో పాల్గొనే అభ్యర్థులకు మరింత సౌకర్యాలు చేపట్టి ముందుకు వెళ్లే అవకాశం ఉందని అన్నారు. దాంతోపాటు నిజామాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయానికి నూతన భవనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఇప్పటికే కోరడం జరిగిందని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సహకరిస్తామని సమాచారం అందించారని అన్నారు.

అర్హులైన వారికి పెన్షన్ అందించాలి

- కార్పొరేటర్ గడుగు రోహిత్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



బిలో పావర్టీ లైన్లో ఉన్న కనీసం 200 మంది వరకు పెన్షన్ అర్హులైన వారు ఉన్నారని, వారికి పెన్షన్ అందించాలని 38 వ డివిజన్ కార్పొరేటర్ గడుగు రోహిత్ అన్నారు. నవ తెలంగాణ తెలుగు దినపత్రిక దసరా ప్రత్యేకత సంచిక సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ ప్రజల సమస్యలను గుర్తించి అవసరమైన చోట తాగునీటిని అందించారని తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని నగరపాలక సంస్థ, మేయర్ ఛాంబర్ ముందు ధర్నా చేసి జనరల్ బాడీ మీటింగ్ లు నిర్వహించాలని, డివిజన్లో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశామని తెలిపారు. ప్రజాసమస్యలు పట్టించుకోవడం లేదని వలువిధాలుగా ప్రయత్నం చేస్తే 38 డివిజన్ లోని ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన నిధులలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ స్కీం కింద 40 లక్షలు, ఎమ్మెల్యే సిడిపి నిధుల కింద 15 లక్షలు, 14వ, 15వ ఫైనాన్స్ లో 20 లక్షలు, డివిజన్లో సిసి రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాల్స్, ఇలా డివిజన్ మొత్తంలో ఇప్పటివరకు సుమారు రెండు కోట్ల రూపాయల అభివృద్ధి పనులు నిర్వహించామని అన్నారు. ా ప్రజల అవసరాలకు తగినట్టుగా అభివృద్ధి చేయడం జరిగిందని వివరించారు. బిలో పావర్టీలో కనీసం 200 మంది వరకు పెన్షన్ అర్హులైన వారు ఉన్నారు అని, వారికి పెన్షన్ అందలేదని అన్నారు. దానికి తోడు డివిజన్లో 1500 నుంచి 2000 మీటర్ల సీసీ రోడ్లు పనులు చేయవలసినది ఉంది అని, సుమారు వెయ్యి మీటర్ల డ్రైనేజ్ పనులు నిర్వహించవలసి ఉందని చెప్పారు. వీటికోసం బడ్జెట్ కేటాయించాలంటూ గత 4 బడ్జెట్ మీటింగ్‌లలోను, 8 జనరల్ బాడీ మీటింగ్ లలోను ప్రశ్నించడం జరిగిందన్నారు. అయినా ఇప్పటివరకు నిధులు కేటాయించలేదని అన్నారు.

అప్పుల బాధతో యువకుడి అత్మహత్య

నవతెలంగాణ-డిచ్‌పల్లి



ఆరోగ్యం సహకరించక, మరో అప్పులు పెరిగిపోవడంతో గత్యంతరం లేక జీవితంపై విరక్తి చెంది ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు.

ఎస్ ఐ మహేష్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. డిచ్‌పల్లి పోలిస్ స్టేషన్ పరిధిలోని మెంట్రాజ్ పల్లి గ్రామానికి చెందిన భోదనవు దీపక్ (36) కొంత కాలంగా ఆరోగ్యం బాగా లేకపోవడం, అప్పులు అధికం కావడం వల్ల జీవితం పై విరక్తి చెందాడు. దీంతో గ్రామ శివారులోని చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య ధనశ్రీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర మార్చురీకి తరలించినట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

బీజేపీ పార్టీ నుండి బిఆర్ఎస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ-కమ్మర్ పల్లి

మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు సుమారు 40 మంది బిఆర్ఎస్ నాయకుడు రాజాగౌడ్ అధ్వర్యంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గున్నీర్ రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.



పార్టీ కండువాలు వేస్తున్న గున్నీర్‌రెడ్డి

బిఆర్ఎస్ లో చేరిన పలువురు మాట్లాడుతూ...

కేసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని, మంత్రి కృషితో బాల్కొండ పల్లెలు ప్రగతి పథంలో నడుస్తున్నాయని అన్నారు. పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అందుతున్న సంక్షేమ పథకాలు, మంత్రి ప్రశాంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై స్వచ్ఛందంగా వచ్చి బిఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నామని తెలిపారు . గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి కేవలం 9ఏళ్లలో చేసి చూపించిన మంత్రి వేములకు తోడుగా నిలబడేందుకు బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వారు స్పష్టం చేశారు.

బోధన్ నియోజకవర్గ కమ్మరి వడ్రంగి సంఘం అధ్యక్షుడిగా సతీష్ చారి



నియామక పత్రం అందుకుంటున్న వడ్ల సతీష్

నవతెలంగాణ-బోధన్‌టౌన్

బోధన్ నియోజకవర్గ కమ్మరి వడ్రంగి సంఘం అధ్యక్షులుగా వడ్ల సతీష్ చారిని ఎన్నిక చేశారు. ఆదివారం రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ మనుమయ సంఘం, కమ్మరి, వడ్రంగి కులవృత్తుల సేవాసంస్థ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. బోధన్ నియోజకవర్గం కమ్మరి, వడ్రంగి సంఘం కార్యనిర్వాహక వర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని కమ్మరి, వడ్రంగి కుల వృత్తుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

విద్యానగర్ కాలనీలో ప్రత్యేక ఉత్సవాలు



ఆర్మూర్: కుమారి పూజ చేస్తున్న మహిళలు

నవతెలంగాణ-ఆర్మూర్/కంఠేశ్వర్

పట్టణంలోని విద్యానగర్ కాలనీ దుర్గామాత మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారి పూజలు చేశారు. కాలనీ మహిళలు పాల్గొన్నారు.

కంఠేశ్వర్: వినాయక నగర్‌లోని శ్రీనగర్ కాలనీ లో గల నవ దుర్గ మాత మండపంలో ఆదివారం పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. ఏడు సంవత్సరాల నుంచి భవాని మాతను నిలిపినట్లు చెప్పారు. అమ్మ వారికి రోజుకో ప్రత్యేకమైన రంగు చీర, గాజులు, నైవేద్యం సమర్పిస్తామన్నారు. ఆదివారం దుర్గ దేవిగా అలకరించి పూజలు చేశామన్నారు.

ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి

- మాజీ ఎమ్మెల్యే కుమారుడు గడ్డం మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్



ప్రముఖ న్యాయవాది గడ్డం మహేందర్ రెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్నట్టు తెలిపారు. ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాల్కొండ మాజీ ఎమ్మెల్యే గడ్డం మధుసూదన్ రెడ్డి కుమారుడు కాగా, భవిష్యత్తు కార్యాచరణను త్వరలోనే ప్రకటిస్తు న్నట్లు తెలిపారు. నాన్నగారి స్ఫూర్తి సన్నిహితుల, అనుచరుల కోరిక మేరకు ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో క్రియాశీలక రాజకీయాల్లోకి వస్తున్నట్టు తెలిపారు. తెలంగాణ ఉద్యమం, పసుపు బోర్డు పోరాటాల్లో పాల్గొన్నట్టు, నాన్న నేర్పిన విలువలతో సేవ కార్యక్రమాలు చేస్తున్నట్టు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఆర్మూర్, బాల్కొండ పరిధిలోని అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తా రా అని అడగగా భవిష్యత్ కార్యాచరణను త్వరలోనే వెల్లడిస్తానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గంగారం తదితరులు పాల్గొన్నారు.